


# విజయభాను





విశాఖపట్నం, ఆదివారం 18-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 59 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### అమెరికా నుంచి

## అత్యాధునిక చాపర్లు

- కొనుగోలు చేయనున్న భారత్
- పెన్స్ భేటీలో ద్వైపాక్షిక రక్షణ బంధమే ప్రధానం



న్యూఢిల్లీః భారత రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. అమెరికా నుంచి భారత్ యూఎస్ మల్టీ రోల్ ఎమ్‌హెచ్ 60 'రోమియో' యాంటీ సబ్‌మెరైన్ హెలికాప్టర్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబర్చినట్లు వాషింగ్టన్‌లోని రక్షణ శాఖ తెలిపింది. వీటి ధర 2 బిలియన్

తరువాయి 2లో..



మాలే: మాల్దీవుల అధ్యక్షుడిగా ఎన్నికైన ఇబ్రహీం మహ్మద్ సోలీ ప్రమాణ స్వీకారోత్సవం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఆ దేశ రాజధాని మాలేకి చేరుకున్నారు. నగరంలోని నేషనల్ స్టేడియంలో శనివారం సాయంత్రం మాల్దీవుల అధ్యక్షుడు ప్రమాణం చేయనున్నారు. ప్రధానిగా

### మాల్దీవుల్లో ప్రజాస్వామ్యం

## వర్ధిల్లాలి

**శాంతియుతమైన, సుసంపన్న దేశంగా అభివృద్ధి చెందాలి**

**మాల్దీవులకు చేరుకున్న ప్రధాని మోదీ..**

**అధ్యక్షుడు ఇబ్రహీం మహ్మద్ సోలీకి శుభాకాంక్షలు**

బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ ఈ హిందూ మహాసముద్ర ద్వీప సమూహానికి వెళ్లడం ఇదే తొలిసారి.

కాగా 54 ఏళ్ల సోలీ అధికారికంగా బాధ్యతలు చేపట్టి తర్వాత ప్రధాని మోదీతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అనంతరం శనివారం రాత్రికల్లా మోదీ మళ్లీ తిరిగి స్వదేశానికి చేరుకుంటారు. కాగా మాల్దీవుల్లో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలనీ, శాంతియుతమైన, సుసంపన్న దేశంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

మాల్దీవుల్లో సెప్టెంబర్ 23న జరిగిన ఎన్నికల్లో సోలీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

## ప్రతీ ఏటా జిల్లాలో 'లిటరసీ ఫెస్ట్' నిర్వహించాలి

### మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నంః విశాఖపట్నం జిల్లాలో జూనియర్ లిటరసీ ఫెస్ట్ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, దీని వల్ల పిల్లలలో మంచి అభిరుచిచులు పెంపొందుతాయని, మంచి పౌరులుగా నిలుస్తారని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మంత్రి స్థానిక హవామహల్‌లో జూనియర్ లిటరసీ ఫెస్ట్ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖపట్నంలో నిరంతరం ఏదో ఒక కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు. విశాఖపట్నం అన్ని

తరువాయి 2లో..



## దాచుకునే వాళ్లే సీబీఐకి భయపడతారు

**పెద్దనోట్ల రద్దు నైతికమైనది..**

**రాజకీయమైనది కాదు**

భోపాల్: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ్‌బంగ ప్రభుత్వాలు సీబీఐని తమ రాష్ట్రాల్లోకి అనుమతించబోమని చెప్పడంపై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ స్పందించారు. ఎవరికైతే దాచుకునే విషయాలు చాలా ఎక్కువగా ఉంటాయెూ వాళ్లే సీబీఐకి భయపడతారు అని అన్నారు. అలాంటి వాళ్లే సీబీఐని తమ రాష్ట్రంలోకి రానివ్వమని అంటారు.. అవినీతి విషయంలో ఏ

తరువాయి 2లో..






# పీలా వారి గైరమ్మ ఉత్సవాలు జయప్రదం చేయండి

## చైర్మన్ వరహానూకరాజు, అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు



అనకాపల్లి : స్థానిక గవరపాలెం గంగిరేవి చెట్టు సమీపంలో ఉన్న, పీలా వారి గౌరీ పరమేశ్వరుల మహోత్స వాలను జయప్రదం చేయా లని, ఆలయ శాశ్వత చైర్మన్ వరహానూకరాజు, అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు కోరారు. శనివారం మాసోత్సవాల సందర్బంగా తయారు చేసిన, కరపత్రాన్ని అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారయణ తనయుడు శ్రీకాంత్ చేతులుమీదుగా ఆవిష్కరించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ వినాయక గౌరీ సేవా సమితి ఆద్వర్యంలో ప్రతీ ఏటా మాదిరిగా ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహించడం జరుగు తుందన్నారు. 175 సంవత్సరాలు చరిత్ర కలిగిన, గౌరీ పరమేశ్వరుల ఉత్సవ సందర్బంగా ఈనెల 18న వంద మంది మహిళలతో కోలాటం నిర్వహించడం జరుగుతుందన్నారు. 19న శివపార్వతి కళ్యాణం, 20 ఉంజల్ సేవ, 23న కార్తీక పౌర్ణమని దీపారాధన, 24న ఆలయ పెద్దలకు సన్మానాలు, 29 న పది వేల మందికి కళ్యాణ విందు, 3న స్కూల్ ఆఫ్ ధియేటర్ ఆర్ట్స్ వారి బహుభాషా నృత్యోత్సవం, 5న అయ్యప్ప స్వామి అంబలం పూజ, 14న గౌరమ్మ సంబరం నిర్వహించడం జరుగుతుందన్నారు. 15 న దేవుడు అనుపోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. ఈసందర్బంగా మందుగుండు సీతారామయ్య ఆర్ధిక సహకారంతో బాణాసంచా పెద్ద ఎత్తున కాల్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ముందుగా గౌరీ పరమేశ్వరులను ఎమ్మెల్యే తనయుడు శ్రీకాంత్ దర్శించుకున్నారు. ఈసందర్బంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బుద్ద శ్రీనివాసరావు, బుద్ద బల్లంనాయుడు, బుద్ద శివ, భీమరశెట్టి సత్యనారాయణ, దాడి గిరివర్ధన్, భీమరశెట్టి లక్ష్మీనారాయణ, కొణతాల కృష్ణ, పీలా నాయుడు, భీమరశెట్టి రాజు, బుద్ద చిన్న, బుద్ద బల్లంనాయుడు, భాస్కరరావు, మళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధులకు పుస్తకాల పంపిణీ

విజయనగరం: అంతర్జాతీయ విద్యార్ధుల దినోత్సవం సందర్భంగా వైయస్సార్ పార్టీ విద్యార్ధి విభాగం స్థానిక 20వ వార్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధులకు పుస్తకాలు, బిస్కట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు ఎం.ఎల్.ఎన్.రాజు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నవరత్నాలలో ఒకటైన అమ్మఒడి పథకం ద్వారా బడిలో ప్రవేశం ఉన్న ప్రతి ఒక్కరికి 15వేల రూపాయలు ప్రతీ ఏటా అందించేందుకు పార్టీ కృషి చేస్తుందని జగన్ ప్రభుత్వం రాగానే ఈ పథకం అమలు అవుతుందని తెలిపారు.

యువజన విభాగం అధ్యక్షులు సంఘంరెడ్డి బంగారునాయుడు, పట్టణ యువజనవిభాగం నాయకులు, అల్లు చాణుక్య, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి జి.రంగారావు, జిల్లా కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి కరణం రమేష్, ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి నాగబాబు, నాయకులు ఈశ్వర్ కౌశిక్, బైక్ రమేష్, ఎస్.ప్రసాద్ , బోనెల తరుణ్,నాని, దివాకర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎలయన్స్‌క్లబ్ అవార్డుల ప్రదానోత్సవం నేడు

విజయనగరం: ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 105 ఆధ్వర్యంలో 18వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు రామనారాయణంలో క్లబ్ దక్షిణ భారత దేశ ఛైర్మన్ బి.చక్రధర రావు ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం జరుగనుందని క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ అన్నారు. ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామనారాయణం ప్రాజక్టుకు ఉత్తమ పర్యాటక కేంద్రంగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని,విశాఖకు చెందిన సిద్ధేంద్రయోగి కళానిలయం వ్యవస్థాపకురాలు నండూరి నాగవెంకట సత్యభాను, విజయనగరంకు చెందిన అమృత శ్రీవర్షిణి స్కూల్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ వ్యవస్థాపకురాలు తెలికిచెర్ల సౌమ్యలకు నృత్య కళారత్న పురస్కారాలను ప్రదానం చేయనున్నామని అన్నారు. ఈ సమావేశంలో క్లబ్ కేబినెట్ సెక్రటరీ పిన్నింటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవా శిబిరంలో ఆకట్టుకున్న పోలీసు స్టాల్స్

విజయనగరం: విజయనగరం పట్టణం అయోధ్య మైదానంలో శనివారం నిర్వహించిన న్యాయ సేవా శిబిరంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టూడెంట్ పోలీసు క్యాడెట్ మరియు రోడ్డు సేఫ్టీ స్టాల్స్ ప్రజలను ఆకట్టుకున్నాయి. స్టూడెంట్ పోలీసు క్యాడెట్ కార్యక్రమం ప్రాముఖ్యతను, దత్తత స్వీకరించిన ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలు, విద్యార్ధులను ప్రోత్సహించేందుకు చేపడుతున్న చర్యలను, మహిళల రక్షణకు, వృద్ధుల హక్కుల పరిరక్షణకు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను సంబంధిత సమన్వయకర్తలు ప్రజలకు వివరించారు. అంతేకాకుండా, రహదారుల భద్రతకు పోలీసు చేపడుతున్న చర్యలను, వివిధ పరికరాలను ప్రదర్శించి, వాటి పనితీరును ప్రజలకు వివరించారు. అంతకు ముందు, ఈ స్టాల్స్‌ను జిల్లా న్యాయమూర్తి శ్రీ ఆలపాటి గిరిధర్ ప్రారంభించారు. ఎస్పీసి కార్యక్రమాలు అమలు చేస్తున్న వివిధ పాఠశాలల విద్యార్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని పోలీసుశాఖ చేపడుతున్న చర్యలును ప్రజలకు వివరించడం, డెమోలును ప్రదర్శించడంతో పలువురు ఈ స్టాల్స్‌ను సందర్శించేందుకు ఆసక్తిని కనబర్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు, అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, ఎఆర్ డిఎస్పీ ఎ. హనుమంతు, ట్రాఫిక్ డిఎస్పీ ఎం. శ్రీనివాసరావు, ఎస్‌బి సిఐ జి. రామకృష్ణ, ఆర్‌ఐ రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్‌ఐలు కళాధర్, వాసుదేవ్, ఆర్‌ఎస్‌ఐ మురళి మరియు ఇతర పోలీసు అధికారులు సంబంధిత సమన్వయకర్తలు పాల్గన్నారు.

మొదటి పేజీ తరువాయి

## అమెరికా నుంచి అత్యాధునిక చాపర్లు

అమెరికా డాలర్లు. ఈ తరహా హెలికాప్టర్ల కోసం భారత్ గత పదేళ్లుగా వేచిచూస్తోంది. దీనికి సంబంధించిన ఒప్పందం కొన్ని నెలల్లో జరుగుతుందని అమెరికా రక్షణ శాఖ తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ సింగపూర్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్‌ను కలిసిన తర్వాత హెలికాప్టర్ల కొనుగోలుపై స్పష్టత రావడం విశేషం. భారత రక్షణ శాఖ అవసరతలను గ్రహించిన అమెరికా ఈ తరహా హెలికాప్టర్లు కొనుగోలు చేయాలని భారత ప్రభుత్వం ముందు ప్రతిపాదించింది. కొన్ని నెలలుగా దీనికి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. ఇక సింగపూర్ వేదికగా జరిగిన మోడీ - పెన్స్ భేటీలో ద్వైపాక్షిక రక్షణ బంధమే ప్రధాన అజెండాగా నిలిచింది. ప్రస్తుతం ఈ హెలికాప్టర్లు అమెరికా నేవీలో సేవలందిస్తున్నాయి. లాక్‌హీడ్ మార్టిన్ ఎమ్‌హెచ్ -60ఆర్ సీహాక్ హెలికాప్టర్లు ప్రపంచంలోనే అత్యాధునిక సాంకేతికత కలిగిన సముద్రపు హెలికాప్టర్లుగా పేరుగాంచాయి. రక్షణ శాఖ నిపుణుల ప్రకారం ఈరోజు ఉన్న నేవీ హెలికాప్టర్లలో రోమియో హెలికాప్టర్లు అత్యాధునికమైనవని చెప్పారు. ఇందులోని ఆయుధ వ్యవస్థ శత్రువులను, వాటి జలాంతర్గాములను,యుద్ధనౌకలను ధ్వసం చేయగల సత్తా లేదా సామర్థ్యం రోమియో హెలికాప్టర్లకున్నాయని చెప్పారు. భారత మహా సముద్రం తీరంలో చైనా నుంచి భారత్‌కు ముప్పు ఉన్నందున భారత్‌కు ఈ తరహా హెలికాప్టర్లు ఎంతో అవసరమని వారు చెబుతున్నారు.

## దాచుకునే వాళ్లే సీబీఐకి భయపడతారు

రాష్ట్రానికీ సార్వభౌమాధికారం లేదు అని పేర్కొన్నారు. అనుమతి లేకుండా ఏపీలో సీబీఐ సోదాలు, దర్యాప్తు చేపట్టడానికి వీల్లేదంటూ సీఎం చంద్రబాబు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా పశ్చిమ్‌బంగ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ కూడా అదే బాటలో నడిచారు. మధ్యప్రదేశ్‌లో భాజపా మేనిఫెస్టో విడుదల చేసిన అనంతరం జైట్లీ మీడియాతో మాట్లాడుతుండగా విలేకరులు అడిగిన ప్రశ్నకు పై విధంగా సమాధానమిచ్చారు.

అలాగే పెద్ద నోట్ల రద్దు విషయంపైనా మాట్లాడారు. పెద్ద నోట్ల రద్దు అత్యంత నైతికమైన చర్య అని, రాజకీయమైనది కాదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం తీసుకున్న పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నోట్ల రద్దుపై తీవ్ర విమర్శలు చేస్తున్న నేపథ్యంలో జైట్లీ దీనిపై స్పందించారు. పెద్ద నోట్ల రద్దు వల్ల పన్ను రిటర్నుల ఫైలింగ్స్ పెరిగాయని, దాని వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు పెరిగాయని తెలిపారు. దీన్ని రాజకీయం చేయొద్దని అన్నారు.

పెద్ద నోట్ల రద్దు పెద్ద కుంభకోణం అని రాహుల్ గాంధీ శుక్రవారం మోదీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్ ర్యాలీలో మాట్లాడిన మోదీ.. రాహుల్ గాంధీ విమర్శలను తిప్పి కొట్టారు. పెద్దనోట్ల రద్దుపై ప్రజలకు ఎలాంటి సమస్య లేదని, కేవలం కొందరికే సమస్య అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతల అనుచరులు, స్నేహితుల నుంచి డబ్బు తీసేసుకున్నామనే కాంగ్రెస్ పార్టీ ఆందోళన చెందుతోందని మోదీ విమర్శలు చేశారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత వచ్చిన డబ్బుతో ప్రజా పనులను, సంక్షేమ పథకాలను చేపడుతున్నట్లు మోదీ వెల్లడించారు.

## ప్రతీ ఏటా జిల్లాలో 'లిటరసీ ఫెస్ట్' నిర్వహించాలి

రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆకర్షణీయ నగరంగా రూపొందుతోందన్నారు. లిటరసీ ఫెస్ట్‌ను ఎంతో ఘనంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని విర్వాహకులను మంత్రి అభినందించారు. లిటరీ ఫెస్ట్‌ను వచ్చే సంవత్సరం కూడా తప్పకుండా నిర్వహించాలని దానిని విద్యా శాఖ స్పాన్సర్ చేస్తుందన్నారు. ఇదే కార్యక్రమాన్ని ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. టెక్ ఫెస్ట్ జిల్లాలో జరుగుతోందని శనివారం వైజాగ్ డిక్లరేషన్ జరుగుతోందని, అదే రోజున లిటరసీ ఫెస్ట్ నిర్వహించడం సరైనదిగా అభివర్ణించారు. ప్రస్తుతం పలు పాఠశాలలలో విద్యార్ధులకు 10 జిపిఎ మరియు ఉన్నత స్థాయిల కోసం పోటీ పడుతున్నారని, అది సరికాదన్నారు. విద్యార్ధులు విలువలతో కూడిన విద్యను, మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకుంటూ బాధ్యతా యుతమైన పౌరులుగా ఎదగాలన్నారు. పాఠశాల యాజమాన్యాలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. అదే విధంగా పిల్లలు చిన్న వయస్సులోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. ఏ రంగం ఎంచుకున్నా వారి లక్ష్యం ఉన్నతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, నవయుగ ఇండస్ట్రీస్ యం.డి. చింతామోహన్, మార్గదర్శి యం.డి. శైలజా కిరణ్ తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో లిటరరీ ఫెస్ట్ నిర్వాహకులు సంధ్య, ప్రియ, సోనాలి, చింతా వెంకట కృష్ణ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. లిటరసీ ఫెస్ట్ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు మంత్రి బహుమతులు అందజేశారు.

# బాలల హక్కులు హరిస్తే ఉపేక్షించం

## : జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్



విజయనగరం: బాలల హక్కులకు ఎట్టి పరిస్థితిలోను భంగం కల్గించరాదని, వారి హక్కులకు భంగం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వారి హక్కుల పరిరక్షణకు అంతా కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ సూచించారు. శనివారం స్థానిక అమోధ్యా మైదానంలో సుప్రీం కోర్టు , జాతీయ న్యాసేవా సంస్థ ఆదేశాల మేరకు న్యాయసేవా సంస్థ, వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో ఏర్పాటుచేసిన మెగా న్యాయ అవగాహనా శిబిరంలో ఆయన ప్రసంగించారు. బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తెరగాలని వారికి అందించే పథకాలు , సేవలలో చిత్తశుద్ధితో చేయాలని అన్నారు. ఆర్టికల్ 22ఎ ప్రకారం వారికి చదువుకునే హక్కు ఉందని, వారితో పనులు చేయించడం, డబి మాన్పించడం, బాల్య వివాహాలు చేయడం నేరంగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. కొంతమంది నిర్లక్ష్యం కారణంగా మాతా, శిశు మరణాలు పెరగడం చాలా బాధాకరమన్నారు. పిల్లల హక్కులను కాలరాస్తూ వారికి వసతి గృహంలో సరైన వసతి, ఆహారం, మరుగుదొడ్లు, త్రాగునీరు, ఉపాధ్యాయుల గైరు హాజరు తదితర అంవాలకు సంబంధించి పిల్లలు ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో బాలలకు న్యాయసేవలు, సలహాలు సూచనలు అందించటానికి ఈ శిబిరం ఉపయుక్తంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సభలో సంయుక్త కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఆర్టికల్ 24 ప్రకారం బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే వారు శిక్షార్హులని అటువంటి వారిపై ఫిర్యాదులు అందితే సంబంధిత యజమానులపై చర్యలు తీసుకోవడంతో పాటు పిల్లలకు పునరావాసం కల్పించడం జరుగుతుందని, తదుపరి విద్యను అందిస్తామని తెలిపారు. బాలల పథకాలు అమలు చేసే శాఖలు వారికి మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ జి.పాలరాజు మాట్లాడుతూ ఆడపిల్లలను బాల్యంలోనే చిదిమేస్తున్నారని, దానిని రూపుమాపాలని, మార్పు కుటుంబం నుంచే రావాలని ఆకాంక్షించారు. చట్టాల అమలుపై అవగాహన కల్పించాలని కోరారు. ఐటిడిఎ పి.డి. డాక్టర్ లక్ష్మీశ తన ప్రసంగంలో బడి బయట ఉన్న 1300 మందిని గుర్తించి బడిలో చేర్పించామని తెలిపారు. రాష్ట్రబాలల హక్కుల కమిషన్ ఛైర్ పర్సన్ హైమావతి మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన సమస్యలపై 1090 టోల్ ఫ్రీ కాల్ చేసి తగిన సహాయం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 22 ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వివిధ స్టాల్స్ ఏర్పాటుచేశారు. రవానా శాఖ ఎల్.ఎల్.ఆర్‌లు జారీ చేశారు. జిల్లా న్యాయసేవా సంస్థ ద్వారా అందిన పలు దరఖాస్తులు పరిష్కరించి ఆధార్, సదరం ధృవపత్రాలు అందజేశారు. ఇందులో డిఆర్‌ఓ జె.వెంకటరావు, ఆర్డీఓ జె.వి.మురళి, డిఇఓ నాగమణి, బిసి కార్పరేషన్ ఇడి. నాగమణి, డిఆర్‌డిఎ, ఐటిడిఎ పిడిలు సుబ్బారావు, వసంతబాల,ఎస్ఎస్.ఎ పి.ఓ శ్రీనివాసరావు, రవాణాశాఖ కమిషనర్ కృష్ణవేణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

- టీడీపీ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



కంచరపాలెంః గర్భిణీ, బాలింతలు రక్తహీనతతో బాధపడకుండా పండంటి శిశువును కనాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం ప్రభుత్వం వారికోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ మరియు 37వ వార్డు టీడీపీ అధ్యక్షుడు గంకల అప్పారావు కోరారు. శనివారం ఉదయం 37వ వార్డు పరిధిలో గల జైభారత్ నగర్ , బర్మాక్యాంప్‌లో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ రక్త హీనత గల గర్భిణీ, బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం వారు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఎవ్వవరిలోనూ రక్తహీనత ఉండకూడదని అన్నారు. అది లోపిస్తే ప్రసవంలోనూ ప్రసవానంతరం మంచి బలమైన పిల్లలు కలగరని అన్నారు. రక్త హీనతతో బాధపకుండా ఆరోగ్యాన్ని సరిచేసుకోవాలని మంచి ఉద్దేశంతో ఈ పౌష్టికాహారంలో బలసంజీవిని, ఖర్జూరం ,రాగి పిండి ,వేరుశెనగ చెక్కీలు ఇస్తున్నారని తెలిపారు. బాలింతలు, గర్భిణీలు దీనిని ఉపయోగించుకోవలసిన భాధ్యత ఎంతైనా ఉందని తెలియజేసి వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రమీలా రాణి ,అంగన్వాడీ ఆయమ్మ ,ఆశా వర్కర్ ,బాలింతలు ,గర్భిణీలు , కిశోర బాలికలు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమిలిలో ఎమ్.పి.ఎమ్ ట్రస్ట్ వైద్య శిబిరం



భీమిలిః స్థానిక ఉచిత వైద్య శిబిరాన్ని స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి మనవడు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించారు. పేద ప్రజలకు అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా స్వర్గీయ డాక్టర్.ఎం.వి.వి.ఎస్.మూర్తి ఈ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారని, ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీభరత్ దగ్గరుండి పర్యవేక్షించి వారి ఆరోగ్యపరిస్థితిని తెలుసుకోవడం, వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.

తాతగారి స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవ కార్యక్రమాలు చపడతామని తెలయజేసారు. సీజనల్ వ్యాధుల పట్ల ముఖ్యంగా డెంగూ జ్వరాలు వంటివి దరి చేరకుండా పరిసరాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు, మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకలు వియ్యాపు శంఖర్, వై. ఈశ్వర రావు, సిహెచ్ శ్రీనివాసరావు, గాడు అప్పలనాయుడు, పాసి నర్సింగరావు ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు,సనపల పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి మహాసభలను విజయవంతం చేయండి

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి

యలమంచిలి రూరల్ః ఏఐటియుసి 16వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు ప్రకటనలో కోరారు. కర్నూలులో ఈ నెల 22 నుంచి 24 వరకూ మూడు రోజుల పాటు ఈ మహాసభలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలపై ఈ మహాసభల్లో చర్చిస్తారన్నారు. చర్చల అనంతరం భవిష్యత్ పోరాటాలపై సన్నద్ధం అయ్యే కార్యాచరణ నిర్ణయం ఉంటుందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది ప్రతినిధులతో పాటు జాతీయ, రాష్ట్ర నేతలు ఈ మహాసభల్లో పాల్గంటారని అన్నారు. కార్మిక శ్రేయస్సు ధ్యేయంగా నిర్వహించే ఈ సమావేశాలను విజయవంతం చేయాలని అన్నారు.

## చురుగ్గా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు

గొలుగొండః పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని పిఆర్ డిఇ ధనుంజయనాయుడు అన్నారు. మండలంలో జోగుంపేట గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొలుగొండ, జోగుంపేట, కె.మల్లంపేట, పాకలపాడు, కె.ఎల్లవరం గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా చేపడుతున్నామన్నారు. వచ్చే నెలాఖరులోగా వివిధ రకాలైన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ ఏడాది 56కిలోల మీటరు సిమెంట్ రోడ్డుకు నిధులు మంజూరు కాగా ఇప్పటికి 28కిలో మీటర్లు నిర్మాణాలు పూర్తి చేశామన్నారు.

# సేనాని హృదయ మార్గంలో సీతారాం

## అనకాపల్లి నియోజకవర్గంలో సొంత నిధులతో విస్తృతంగా సేవా కార్యక్రమాలు

### - జనాభిమానానికి నిదర్శనం - జనసేవలో సీతారాం - జనం ముంగిటికి సీతారాం



అనకాపల్లి: జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు అయిన కొణతాల సీతారాం తన సొంత నిధులతో ఇప్పటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్నారు. అయితే ఇదంతా తాను నమ్ముకున్న జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆశయ సాధన కోసం అనే విషయం మాత్రం అతి కొద్ది మందికే తెలుసు. ఎందుకంటే ఎన్ని లక్షలు ఖర్చు చేసినా ఆయన ఏ రోజు వ్యక్తిగత ప్రచార ఆర్భాటం కోరుకోలేదు. తాను ఎదుర్కొన్న ఒడిదుడుకులను అనుక్షణం గుర్తు చేసుకుంటూ ప్రతి వ్యక్తి కష్టానికి విలువ ఇస్తూ , పేద వాడి బాధలు అర్ధం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాను తన జీవితంలో ఎదుర్కొన్న సమస్యలు సామాన్య ప్రజానీకం ఎదుర్కొనకూడదనే లక్ష్యంతో అధికారం లేకపోయినా సరే ఆయన తనదైన సైళిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గ్రామ గ్రామాన పర్యటిస్తూ జనసేన పార్టీకి నిరంతరం నిరంతరం జవసత్వాలు నింపుతున్నారు. నిజానికి ఈయనకు సేవా మార్గం తప్పించి రాజకీయ అనుభవం లేదు. కానీ అనకాపల్లి రాజకీయాల





అణగారిపోయి సేవకు ఆస్కారం లేకుండా చేస్తున్న సందర్భంలో అన్యాయానికి గురైన ప్రజల అతని ఇంటిని ఒక ప్రజా దర్బారులా మార్చారు. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండానే ఈయన ఎంతో మందికి సాయం చేస్తూ వచ్చారు. అలా వచ్చిన జనం కొద్ది నెలల క్రితం వద్దన్నా వినకుండా ఆయనను రాజకీయాల్లోకి రావాలని బలవంతపెట్టిన సందర్భంలో కూడా ఆయన తిరస్కరించారు. అయితే అధికార పార్టీ ఆగడాలు ఎక్కువైపోతున్న నేపథ్యంలో , ఎలాగూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఔత్సాహిక సేవకులను పార్టీలోకి ఆహ్వానించిన నేపథ్యంలో సీతారాం అడుగులు జనసేన వైపునకు సాగాయి. ఎలాగూ సేవా కార్యక్రమాలే లక్ష్యంగా పెట్టుకున్న ఆయన ఎలాంటి వ్యక్తిగత ఆపేక్ష లేకుండా జనసేప పార్టీలో చేరారు. చేరిన దగ్గర నుంచి పార్టీ సిద్ధాంతాలను జనంలోకి తీసుకెళ్లేందకు అనేక కార్యక్రమాలు చేపట్టారు. దానితో పాటుగా పవన్ కల్యాణ్ ఆశయ సాధనలో భాగంగా విజయవాడలో పది రోజుల పాటు ఉద్యమం చేపట్టి తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి నిధులు మంజూరు చేయించారు. అంతెందుకు తాజాగా అనకాపల్లి పట్టణంలోని నాయుళ్ల వీధిలో జీవీఎంసి స్థలాన్ని రక్షించి జనసేన పార్టీ ఖాతాలోకి మరో విజయాన్ని అందించారు. ఇలా అను నిత్యం ఆయన ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నారు. ఇకపోతే రైతాంగం కోసం ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 13వ్యవసాయ బోర్లు నిర్మించారు. అలాగే వెదురుపర్తి, తుమ్మపాల గుండాల వద్ద ప్రయాణికుల సౌకర్యం కోసం వీలైనంతలో రహదారులు నిర్మించారు. ఇలా ప్రతి చోట జనసేన పార్టీ తరపున సీతారం ఎల్లప్పుడూ ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూ పార్టీకి ప్రజా బలం చేకూరుస్తున్నారు. ఇలా ఒక కొత్త పార్టీని జనంలోకి తీసుకు రావడమే కాకుండా ఆ పార్టీ పునాదులు బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్న సీతారాంకు జనం నుంచి సాదర అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.





# వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి రావాలి మన వంశీని ఎమ్మెల్యేగా చూడాలి

వంశీకృష్ణకు వివాహదిన శుభాకాంక్షలు .. వైఎస్ఆర్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు



శివాజీపాలెం: రాజన్న రాజ్యం రావాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిందేనని, మన వంశీకృష్ణను వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యేగా చూడాలని విశాఖ తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ అభిమానులు కోరుతున్నారు. శనివారం వంశీకృష్ణ శ్రీనివాస్ వివాహ దినోత్సవం సందర్భంగా ఆయన ఇంటివద్ద బంధువులు, వైఎస్ఆర్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు ఇంటివద్ద ఆయనను కలిసి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ పార్టీని గద్దె దింపి జగనన్నకు ముఖ్యమంత్రిగా ఓట్లు వేసి గెలిపించి నాడే మనం కలలుగన్న రాజన్న రాజ్యం మరలా అవతరిస్తుందని ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ముఖ్యంగా గడప గడపకూ వైఎస్ఆర్‌సీపీ, నవరత్నాలు తదితర పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వంశీకృష్ణ కోరారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ అభిమానులు ఆయన ఇంటివద్దకు చేరుకుని కేక్ కట్ చేసి దంపతులను సన్మానించి, శుభాభినందనలు తెలిపారు. ఆ కుటుంబం అనునిత్యం సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన, మహిళలు మరియు నాయకులు పాల్గొన్నారు. నూతన నియామకం అయిన నియోజకవర్గ యువజన విభాగం ఇంచార్జి బోయిన సునీల్‌ను మరియు పార్లమెంట్ మహిళా జనరల్ సెక్రటరీ పతివాడ వెంకట లక్షిని అభినందించారు. నియోజకవర్గ మహిళలు నల్ల కృపా జ్యోతి, శిరీష, సాగరిక, మధులత, షకీనా, వరలక్ష్మి, జోషిల, కారి శ్రీవర్మ, పోలరత్నం, నైటమ్మ, నారాయణమ్మ, రమాదేవి, పండరీబాయ్, వీరమ్మ పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వైసిపి కార్తీకసమారాధాన



నాతవరం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్తీక సమారాధాన కార్యక్రమం శనివారం తాండవ జలాశయ ఆవరణలోని నల్లగొండమ్మ తల్లి ఆలయం వద్ద ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వరుదు కళ్యాణి, నర్సీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్, మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణలు పాల్గని మాట్లాడుతూ వైసిపి నాయకులు, కార్యకర్తలతో ఇటువంటి వనసమారాధాన కార్యక్రమం పాల్గనడం ఆనందంగా ఉందన్నారు. కార్యకర్తల్లో, నాయకుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు ఈ కార్యక్రమం దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, మండల నాయకులు పైల పోతురాజు, శెట్టి నూకరాజు, ఇతర నాయకులు, 27 పంచాయతీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారము అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు సతీ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు సింహగిరికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు సాంప్రదాయం ప్రకారం ఆలయంలోనికి స్వాగతం పలుకగా అంతరాలయంలో అర్చకస్వాములు వారి గోత్రనామములతో అర్చనలు చేయగా అనంతరం కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా బేడామండపంలో వైదికులు ఆశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వారికి స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు

# ల్యాండ్ పూలింగ్‌ను అడ్డుకుని తీరుతాం

- రైతులను మభ్యపెట్టి మోసం చేస్తే సంహించం
- 269 జివోను వెంటనే రద్దుచేయాలి
- ట్రైజంక్షన్ భూముల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మధు పర్యటన
- స్టీల్ మార్చ్ స్ఫూర్తితో రైతులు మార్చ్ నిర్వహించాలని పిలుపు



విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా రైతుల భూములను ల్యాండ్ పూలింగ్ పేరుతో దోచుకునే ప్రయత్నం చేస్తే అడ్డుకుని తీరుతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి. మధు హెచ్చరించారు. రైతులను మభ్యపెట్టి మోసం చేస్తే సంహించబోమని స్పష్టం చేశారు. శాటిలైట్ టౌన్‌షిప్ నిర్మాణంలో భాగంగా ట్రై జంక్షన్‌లో ఉన్న 1570 ఎకరాల భూములను ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ భూముల్లో ఆయన శనివారం పర్యటించారు. అనంతరం గంగవరంలో బాధిత రైతులతో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ట్రైజంక్షన్‌లో ఉన్న రైతుల భూములను లాక్కుని ప్రభుత్వానికి అప్పగించే బ్రోకర్ పనిని ఇక్కడ ఎమ్మెల్యేలు చేస్తున్నారని విమర్శించారు. అలా చేసినందుకు ఒక్కో ఎమ్మెల్యేకు రూ.100 కోట్ల వరకూ ప్రభుత్వం కమీషన్ కింద ఇస్తుందని ఆరోపించారు. అటువంటి నాయకులను తరిమి కొట్టే రోజులు వచ్చాయనీ రైతులంతా ఏకతాటిపైకి వచ్చి భూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు చంద్రబాబు కన్ను విశాఖపై పడిందన్నారు.

పరదేశీపాలెం, మధురవాడ, ఆనందపురం, పెందుర్తి, ట్రైం జంక్షన్ వంటి ప్రాంతాల్లో సుమారు 2వేల ఎకరాల భూములను రైతుల వద్ద నుంచి దోచుకునేందుకు కుట్ర జరుగుతోందన్నారు. అన్ని ప్రాంతాలకు చెందిన రైతులంతా ఐకమత్యంగా ముందుకు వచ్చి భూ పోరాటాలు చేయాలన్నారు. ముఖ్యంగా స్టీల్ ఉద్యోగులు చేసిన స్టీల్ మార్చ్‌ను స్ఫూర్తిగా తీసుకుని అన్ని ప్రాంతాల రైతులూ కలిసి కట్టుగా ఒక మార్చ్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతులు భవిష్యత్తులో చేయనున్న ఈ భూ పోరాటాలకు సిపిఎం మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఈ సభలో సిపిఎం జిల్లా, నగర కార్యదర్శులు కె.లోకనాథం, డాక్టర్ బి. గంగారావు, సిఐటియూ జిల్లా ఉపాధ్యాక్షులు గణిశెట్టి సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు జి.నాయనిబాబు, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు డి. వెంకన్న, పి.శేషారత్నం, ట్రైజంక్షన్ భూ పరిరక్షణ కమిటీ నాయకులు చిన్నంనాయుడు, గంగవరం మాజీ సర్పంచి ఎం.దేవుడు, సిఐటియు నాయకులు ఉమామహేశ్వరావు, ఈ-మర్రిపాలెం, పెదముషివాడ, అగనంపూడి, నంగినారపాడు, గంగవరం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొయ్యూరులో ఉచిత వైద్య శిబిరం

కొయ్యూరు: పోలీసుశాఖ సహకారంతో ఈ నెల 18న ఆదివారం మండల కేంద్రమైన కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. నడుమునొప్పి, మెడనొప్పి, కీళ్ల నొప్పులు, ఎముకలు, కీళ్లనరములు, వెన్నుముక, సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరంలో వైద్య నిపుణులు పెట్ల అరుణకుమార్ చికిత్స అందించనున్నట్లు తెలిపారు. సుమారు రూ.2వేల విలువ చేసే బోన్‌డెన్సిటి పరీక్ష, ఎక్స్‌రే, బిపి, సుగర్ పరీక్షలు ఉచితంగా చేయనున్నారు. మరెన్ని వివరాలకు వైద్య నిపుణులు పెట్ల అరుణకుమార్ 8886655808, 9948617892 సెట్ నెంబర్లను సంప్రదించాలంటూ కరపత్రాలు ద్వారా ప్రచారం చేస్తున్నారు.

# మూడు రోడ్ల కూడలిలో సిసి కెమెరాల ఏర్పాటు

రావికమతం: రావికమతం మూడు రోడ్ల కూడలిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు.

నాలుగు రోడ్ల కూడలిలో స్థానిక పోలీసులు ఇప్పటికే రెండు కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనలటిక్స్ సర్వేలెన్స్ కంపెనీ ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల ద్వారా ఇక్కడి నిఘా మొత్తం నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయానికి, విజయవాడ డిజిపి హెడ్‌క్వార్టర్స్‌కు సమాచారం చేరుతుంది. ఏపి ఫైబర్ నెట్‌వర్క్‌కు దీనిని అనుసంధానం చేశారు.

# జగ్గంపేటలో రూ.20లక్షలతో సిసి రోడ్లు

రోలుగుంట: మండలంలోని జగ్గంపేట గ్రామంలో రూ.20లక్షల ఉపాధి నిధులతో సిసి రోడ్లు నిర్మిస్తున్నారు.

గ్రామంలో బాపూజీ ఇంటి దగ్గర నుంచి నూకాలతల్లి గుడి వద్దకు 500 మీటర్లతోనూ, బిటి రోడ్డు నుంచి బ్రహ్మం గారి గుడి వరకు రూ.1.80లక్షలతోనూ రోడ్లు వేస్తున్నామన్నారు.

# 34వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు



అనకాపల్లి : పట్టణంలో శనివారం 34 వార్డులో విజయరామరాజు పేట మరిడిమాంబ గుడివద్ద తెలగుదేశం పార్టీ సబుత్వం నమోద కార్యక్రమం చాల చురుకుగా సాగుతున్నది కార్యకర్తలతో పాటు ప్రజలుకూడా తెలగుదేశం పార్టీ చేస్తున్న అభి వృది కార్యక్రమాలకు ఆకర్షలుతులై ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ నాయకత్వం బలపరుస్తూ స్వచ్ఛందంగా పార్టీసభుత్వం తీసుకుంటున్నారు ఈకార్యక్రమములో అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర వార్డు ప్రెసిడెంట్ కోమూర్తి నారాయణరావు, దాడి జగన్ పిట్ల రాజు బొబిలి గోవింద గోల్డ్ వాసు తుట్ట పెంటరవు సూరంపూడి రగురం బొబిలి నరసింగరావు బంగారు రాజెశ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన శంఖారావం విజయవంతం చేయాలి

## నియోజకవర్గ నాయకులు సీతారాం

అనకాపల్లి : మాజీ మంత్రి బాలరాజు జనసేన పార్టీలో చేరిన సందర్భంగా జిల్లా జనసేన పార్టీ ఆదివారం విశాఖలో తలపెట్టిన జనసేన శంఖారావాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు తరలి రావాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లి నియోజకవర్గం నుంచి మొత్తం పది బస్సులు, పది కార్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి విశాఖ బయలుదేరి వెళ్తామన్నారు. దీనికి ముందుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య కార్యకర్తలతో అనకాపల్లిలో ఆత్మీయ సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు విధిగా హాజరై జనసేన బలాన్ని చాటి చెప్పాలని ఈ సందర్భంగా సీతారాం కోరారు.

# విజయభాను

## సంపాదకీయం

## చట్టాల ఆసరాతో ఆధిపత్య పోరు

రాజకీయ విభేదాల పరిధిని దాటి రాజ్యాంగపరమైన చట్టాల ఆసరాతో ఆధిపత్య పోరుగా మారింది. ఏకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) తమ రాష్ట్రంలో సోదాలు, దర్యాప్తులను అడ్డుకునే తీవ్ర చర్యలకు చంద్రబాబు దిగటం ప్రమాదకర పరిణామం. అవినీతి నిరోధక చట్టం-1988, ఐపీసీలోని కొన్ని సెక్షన్లు, కేంద్ర చట్టాల్లోని 63కు పైగా ఉన్న వివిధ సెక్షన్లను అడ్డం పెట్టుకొని ఆంధ్రప్రదేశ్‌లో సీబీఐ ఎలాంటి దర్యాప్తులు, సోదాలు చేయరాదని నిర్ణయించటం దుస్సాహసమే. ఇది రానురాను ఎలాంటి విపత్కర పరిణామాలకు దారితీస్తుందోనన్న ఆందోళనలు కూడా వ్యక్తమవటం సహజం. నరేంద్ర మోదీతో ఏర్పడిన రాజకీయ భేదాభిప్రాయాల కారణంగానే ఈ మధ్యకాలంలో చంద్రబాబు మోదీపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడుతున్నారు. ఇది సాధారణ రాజకీయ వైరుధ్యంగానే అందరూ భావించారు. కానీ అది శృతిమించి రాజ్యాంగసంస్థల పనిని నిలువరించేదాకా పోవటం ఆహ్వానించదగ్గ పరిణామం కాదు. ఈ మధ్యకాలంలో ఏపీలో కొందరి ఇండ్లపై సీబీఐ అధికారులు విస్తృత సోదాలు చేశారు. అవినీతి కార్యకలాపాలు, లెక్కకు మించిన ఆస్తుల కేసులో దర్యాప్తులో భాగంగా ఆయా వ్యక్తుల ఇండ్లల్లో సోదాలు నిర్వహించటం సాధారణమేనని కేంద్ర దర్యాప్తు సంస్థ వర్గాలు చెప్పుకున్నా యి. సోదాలకు గురైన వారిలో టీడీపీ నేతలు, వారి అనుంగు వ్యాపార సంస్థలు ఉండటంతో చంద్రబాబు కేంద్రంపై గుర్రుగా ఉండటం సహజమే. అయితే ఈ సోదాలు, దాడులు కేవలం కక్షపూరితంగా వేధింపుల్లో భాగంగా చేసినవేనని, కేంద్రాన్ని విభేదిస్తున్నందుకే మమ్ములను భయభ్రాంతులను చేసేందుకే కేంద్రం ఇదంతా చేస్తున్నదని ఆరోపించారు. అయితే కేంద్రం ఆధీనంలోని రాజ్యాంగబద్ధ సంస్థల పనితీరును నిలువరించటం ఎంతవరకు సబబు అన్నది ఇవ్వాళ చర్చనీయాంశం. దేశంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాల విషయంలో దశాబ్దాలుగా చర్చలు సాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా గవర్నర్ వ్యవస్థ ద్వారా కేంద్రం రాష్ట్ర రాజకీయాలను వెనుక నుంచి నియంత్రిస్తున్నదనే ఆరోపణలు బలంగానే ఉన్నాయి.

గవర్నర్ వ్యవస్థ ఆసరాతో దేశంలో రాష్ట్రపతి పాలన విధించిన ఉదంతాలున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ వ్యవస్థనే రద్దుచేయాలన్న డిమాండ్ కూడా పుట్టుకు వచ్చింది. ముఖ్యంగా నిధుల కేటాయింపులో, అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు లో కేంద్రం దక్షిణాది రాష్ట్రాల పట్ల సవతితల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నదనే వాదనలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే ఇలాంటి విధానపరమైన విషయాలు, వివాదాల పరిష్కారం కోసం కేంద్రరాష్ట్ర సంబంధాలపై అనేక కమిషన్లు ఏర్పాటయ్యాయి. ఈ కమిషన్లు ఎన్నో కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై విలువైన సూచనలు చేశాయి. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నరోజుల్లో కేంద్ర రాష్ట్ర సంబంధాల పై తీవ్రంగా మాట్లాడిన నరేంద్ర మోదీ, తాను ప్రధాని అయిన తర్వాత పాతదారే ఎంచుకోవ టం విశేషం.

ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం-1946 ప్రకారం కేంద్రం సీబీఐని ఏర్పాటు చేసింది. దీనిప్రకారం ఢిల్లీ భూ భాగం పరిధిలోనే సీబీఐ పనిచేయటానికి అవకాశమున్నది. ఢిల్లీ బయట ఏ రాష్ట్రంలోనైనా దర్యాప్తు, సోదాలు చేయాలంటే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ భూ భాగం పరిధిలో దర్యాప్తునకు వీలు కల్పిస్తూ సాధారణ సమ్మతి తెలుపుతూ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఇలాంటి సాధారణ సమ్మతి నోటిఫికేషన్ గత ఆగస్టు దాకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. ఆ తర్వాతి కాలంలో కేంద్రంతో చంద్రబాబుకు చెడింది. ఆ తర్వాత కాలంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కొన్ని సంస్థలపై ఐటీ సోదాలు జరిగాయి. దీంతో చంద్రబాబు ప్రభుత్వం సీబీఐని నిలువరించే పనికి శ్రీకారం చుట్టినట్లు కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే సీబీఐలో అంతర్గత, ఆధిపత్య పోరు, అవినీతి ఆరోపణలు వెలుగుచూశాయి. బాబుకు కలిసి వచ్చింది. ఈ నేపథ్యంలోనే ఏపీలోని ఓ సీనియర్ న్యాయవాది సీబీఐ ప్రతిష్ట దెబ్బతిన్నదని, పనితీరులో విశ్వసనీయత లోపించిందంటూ, రాష్ట్రంలో అవినీతి కార్యకలాపాలపై రాష్ట్రంలోని అవినీతి నిరోధకశాఖ సమర్థంగా పనిచేయగలదనీ ఏపీ ప్రభుత్వానికి వినతి పత్రమిచ్చారు. దీంతో చంద్రబాబు తమ రాష్ట్రంలో సీబీఐ సేవలు అవసరం లేదని తేల్చిచెప్పే చర్యలకు దిగటం కనిపిస్తున్నది. మోదీ, చంద్రబాబు ఇరువురూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం, ఆధిపత్యం కోసం రాజ్యాంగసంస్థల పనిలో జోక్యం చేసుకునేవిధంగా వ్యవహరించటం గర్హనీయం.



41వవార్డు పరిధిలో ఊర్వశి జంక్షన్ గౌరీ సేవ సంఘం ఆధ్వర్యంలో గౌరీ పరమేశ్వరుల రాట మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గణబాబు

## భీమిలిలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన భరత్



భీమునిపట్నం : స్థానిక గంటస్తంభం ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం స్వర్గీయ డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి మనవడు ఎం.భరత్ ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాన్ని ఎమ్.పి.ఎం.ట్రస్ట్ మరియు ఎన్.టి.ఆర్. సేవాసమితి ట్రస్ట్ తో కలిసి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరాలకు మంచి స్పందన వస్తోందని ఆయన అన్నారు. స్వర్గీయ డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి ఉచిత వైద్య శిభిరం కోసం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొన్నారని ఆయన నిర్దేశించిన విదంగా వైద్య శిభిరాలను కొనసాగిస్తామని అన్నారు.ఈ వైద్య శిభి రాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దంత పరిక్షలు, కంటి వైద్య పరీక్షలు, జనరల్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో సుమారు మూడు వందల మందికి చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహుకులు, గీతం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'సాకా' జన్మదినవేడుకలు

### పాదయాత్ర ఆశయం సిద్ధించాలి : ఎమ్మెల్సీ బోస్



రావులపాలెం: రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత పాలనకు ముగింపు పలికే రోజులు దగ్గర పడ్డాయని ఎమ్మెల్సీ పిల్లి శుభాష్‌చంద్రబోస్ అన్నారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయం వద్ద నియోజక వర్గ వైసిపి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా పరిషత్ ప్రతిపక్ష నేత, వైఎస్సార్సీపి నాయకులు సాకా ప్రసన్నకుమార్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ పిల్లి శు భాష్‌చంద్రబోస్, శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భముగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, అభిమానులు, కార్యకర్తల నడుమ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్సీ బోస్ మాట్లాడుతూ పుట్టిన రోజునాడు రావులపాలెం నుండి పశ్చిమగోదావరి జిల్లా గౌరీ పట్నం మేరీమాత ఆలయానికి 53 కిలో మీటర్ల మేర తాను తలపెట్టిన పాదయాత్ర అభినందనీయమని, తనకు నియోజక వర్గంలో ఇంతటి ప్రజాదరణ ఉండడం తన వ్యక్తిత్వానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రస్తుతం పాలనపై ప్రజలు విసుగు చెందారని, వైసిపి ప్రాభల్యం అంతకంతకు రెట్టింపైయ్యిందని, రానున్న ఎన్నికల్లో విజయఢంగా మ్రోగించడం తద్యమన్నారు. . అనంతరం స్థానిక కెవిఆర్ జంక్షన్ వద్ద గల దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, దివంగత మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తదుపరి చిన్న ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్సీ బోస్ పార్టీ పతాకాన్ని ఊపి పాదయాత్రను ప్రారంభించారు. నాయకులు, అభిమానులు, కార్యకర్తల నడుమ కొనసాగిన పాదయాత్ర మహాత్మాగాంధి షాపింగ్ కాంప్లెక్స్ మీదుగా చినవంతెన వద్దకు చేరుకుంది. అక్కడ అభిమానులు బొకేలతో పూలమాలలతో అభినందనలు తెలియజేసారు.

## ఆన్‌లైన్‌లో గీతం ప్రవేశ పరీక్ష దరకాస్తులు

విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖ ట్నం, హైదరాబాద్ లతో పాటు బెంగళూరు క్యాంపస్‌లో ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ఱఱఱ.ఫ్రత్ఱుఎ.వఱబ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు. ఇంజనీరింగ్‌లో 10 బి.టెక్ కోర్సులకు, ఇసిఇ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో 6 సంవత్సరాల డ్యూయల్ డిగ్రీ కోర్సులు (బి.టెక్+ ఎమ్.టెక్), 19ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి కోర్సులకు, ఐదేళ్ల బి.ఆర్క్ కోర్సుకు,రెండేళ్ల ఎమ్.ఆర్క్ కోర్సుకు గ్యాట్-2019 ప్రవేశ పరీక్షను అఖిల భారత స్థాయిలో దేశంలోని 50 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశాలకు గ్యాట్-2019 రాయవలసి ఉంటుందన్నారు. గ్యాట్-2019 ప్రవేశ పరీక్షకు సంభందించిన ధరఖాస్తులు దేశ వ్యాప్తంగా అన్ని యూనియన్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖలలో లభిస్తాయని అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర పేర్కొన్నారు.పూర్తి చేసిన ధరఖాస్తులను 2019వ సంవత్సరం మార్చి 30వ తేది లోగా అందజేయవలసి ఉంటుందన్నారు. ఏప్రియల్ 5వ తేది నుంచి గీతం వెబ్‌సైట్ లో హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

ఏప్రియల్ 10వ తేది నుంచి 22వ తేది వరకు ఈ ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష పూర్తి అయిన వారం రోజులలో అంటే ఎప్రియల్ 26 వ తేదిన ఫలితాలను వెల్లడిస్తామని అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర, తెలిపారు.

## సమయం (కవి సమయం)

### దేవుని గుడిలో దివ్వేలు

కర్షకుడా - కర్షకుడా ఏకంకండి
ఏకమై యీ దేశాన్ని పాలించండి ॥కర్ష॥
పగలనక - రాత్రనక - ఎండనక - వాననక,
కొండలు - గుట్టలు పిండిగజేసి
బీడులు గాడులు ఏకం చేసి
సాగును సేసా ఓరన్నా
నాగలి పట్టే రైతన్న ॥కర్ష॥
నీరక్తపు బిందువులే, చెమటగా మారింది
ఆవిరైపోయింది - వర్షములా కురిసింది
బీటులైన భూమిన్నైన, వాడిపోయే సెళ్లన్నైన
వర్షాలు కురిసినావి, వరిసేళ్లు పండినాయి
భూమాత మనపైన కరుణించింది
ధనలక్ష్మి మన యింట వెలిసిల్లింది
పండుగలు వచ్చినాయి - బంధువులు వచ్చినారు
కొడుకులు కోడళ్లతోనూ - కూతుళ్ల అల్లుళ్లతోను
పిల్లా పాపలతోను చక్కనైన ఇల్లాలితో
హాయి హాయి గున్నావు ఓరన్నా- నీ స్వేచ్ఛకు
ఎదురులేదు రైతన్నా ॥కర్ష॥
వీధి వీధి జానపదలు - హరికథలు- బుర్రకథలు
సాములు గరిడీలు - బాజాలు భజంత్రీలు
ఇంటింటను శుభం పలుకు బసవుసి మెడలో గంటలు
ప్రకృతిమాత నిలయమైన చల్లన్నైన పల్లెటూళ్లు
దేశానికి తిండిపెట్టే త్యాగధనులు రైతన్నలు
దేశమంతా వెలుగునిచ్చే దేవుని గుడిలో దివ్వేలు
రైతన్నలు దేవుని గుడిలో దివ్వేలు ॥కర్ష॥

...కవితా రచన
కొయ్యా హరిహరరెడ్డి



*విశాఖ పశ్చిమ నియోజకవర్గం 42వ వార్డులో నిర్వహించిన రావాలి జగన్ కావలి జగన్‌కార్యక్రమంలో భాగంగా గడప గడప కి నవరత్నాలు కార్యక్రమం నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ నాయకులతో కలిసి సభను ఉద్దేశించి మాట్లాడుతున్న విశాఖ నగర్ YSRCPఅధ్యక్షులు మీ డాక్టర్:విజయప్రసాద్ మళ్ళ మజీ MLA విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త.*

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

నర్సీపట్నంః మంత్రి అయ్యన్నపై వైసీపీనాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. శనివరం నర్సీపట్నం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మాఫియాను అరికట్టాలని, గంజాయిని రవాణా జరగకూడదని మొట్టమొదటగా గళమెత్తింది అయ్యన్నపాత్రుడు అన్నారు. జిల్లాలో గంజాయి రవాణా చేస్తోంది వైసిపి నాయకులే అని, గంజాయి స్మగ్లింగ్ కేరాఫ్ వైసిపి అని పేర్కొన్నారు. దానికి ఆధారాలు పోలీస్ స్టేషన్లలో గంజాయి కేసులను(ఎఫ్ఐఆర్) బయటకు తీస్తే 80 శాతము వైసిపికి చెందిన వారే ఉంటారన్నారు. మీకు ఏస్థాయి ఉందని స్థాయిల గురించి మాట్లాడుతున్నారన్నారు. మీ దగ్గర ఆధారాలు ఉంటే రుజువు చేయాలన్నారు. రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటామని ఇప్పటికే చెప్పామన్నారు. నిరాధారమైన ఆరోపణలను ఇకనైనా మానుకోవాలన్నారు. ప్రజల్లో గుర్తింపు పొందాలంటే ఒకరిని విమర్శించడం కాదు. ప్రజలకు మంచిని చేయడం ద్వారా ప్రజలలో గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎంపిపి సన్యాసిదేముడు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆర్థిక పరిపుష్టికి సహకార సంఘాల కృషి శ్లాఘనీయం : జిల్లా ఎస్పీ జి.పాలరాజు



విజయనగరం: పూర్వం వ్యవసాయం లాభదాయకంగా ఉండాలంటే రైతుకు కనీసం 15 ఎకరాల వ్యవసాయ భూమి ఉండాల్సి ఉండేది. అటువంటి పరిస్థితుల్లో సహకార సంఘాలు ఏర్పడి, రైతులకు అండగా నిలవడంతో సన్న, చిన్నకారు రైతులు వ్యవసాయం చేయడం, లాభాలు పొందడం జరిగేదని జిల్లా పోలీస్ సూపరెంటెండెంట్ జి.పాలరాజు అన్నారు. . 65వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో సహకార వారోత్సవాలుజిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సహకార వారోత్సవాలకు జిల్లా ఎస్పీ జి. పాలరాజు గారు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలోగల జిల్లా పోలీసు ఉద్యోగుల సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను జిల్లా ఎస్పీ ఎగర వేసారు. ఈ సహకార సంఘానికి త్వరలోనే నూతనంగా భవనాన్ని నిర్మించనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. సహకార సంఘాల ఏర్పాటుకు విశేషంగా కృషి చేసిన మహాత్మా గాంధీ , ప్రధాన మంత్రి జవహర్‌లాల్ చిత్ర పటాలకు జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. జిల్లా పోలీసు ఉద్యోగుల సహకార సంఘంలో సభ్యత్వం ఉండి, ఇటీవల ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఏఆర్ఎస్ఐ జన్నిరాజు, ఏఎస్ఐ సిహెచ్. మధుసూధనరావు, ఏఆర్ పిసి వి.వి. రమణ, కానిస్టేబులు జి. రామారావు, ఏఎస్ఐపి. మల్లికార్జునరావు ఎస్ఐ కె.కె. విశ్వనాధం కుటుంబాలకు సహకార సంఘం ద్వారా ఇన్సూరెన్సుగా ఒక్కొక్క కుటుంబానికి రూ॥ 30 వేలు చొప్పన జిల్లా ఎస్పీ జి. పాలరాజు అందించారు. అదే విధంగా సహకార సంఘం ఏర్పడిన దగ్గర నుండి సభ్యత్వం కలిగిన పార్వతీపురం ట్రాఫిక్ ఎస్ఐ జె. పైడిరాజు, బొండపల్లి ఏఎస్ఐ బి. జగన్నాధ రావు మరియు పోలీసు కంట్రోల్ రూం ఎస్ఐ జి. ఎస్. ప్రకాష్‌రావులను జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసారు. శార్వాణీ పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో చదవులో ప్రతిభ కనబర్చిన కె. మేఘన, బి. భవ్య. ఎ. అస్మిత, టి.ఊహ, కె. గ్రీష్మ, పి. జస్వంత్, బి. సాయి అభిజిత్, ఎం. బిందూష, వి. పుణ్యవతిలకు క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వి. జాహ్నవి, ఎం. ముఖేష్ కుమార్‌లకు జిల్లా ఎస్పీ జ్ఞాపికలను జిల్లా ఎస్పీ అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ఎస్. వెంకటరావు, జిల్లా ఆడిట్ అధికారి ఎస్. అప్పలనాయుడు,డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి డి. నారాయణ రావు, సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి వాణీసత్య, జోనల్ డ్యుకేషనల్ అధికారి కె. శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీహరిరావు, పోలీసు ఉద్యోగుల సహకార సంఘం కార్యదర్శి నీలకంతం నాయుడు, డైరెక్టర్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎం.వి.ఆర్. సింహాచలం పోలీసు అధికారుల, సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి అయ్యన్నను కలిసిన సివేరి అబ్రహం



నర్సీపట్నం : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబరుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సివేరి అబ్రహం శనివారం సాయంత్రం రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును నర్సీపట్నంలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై, రాజకీయాలపై చర్చించారు. అదే విధంగా వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడును కూడా కలిశారు. ఈ కార్యక్రమంలో సిబిఎన్ ఆర్మీ, సోషల్ మీడియా నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి), సివేరి సురేష్, శంకర్, దయానిధి, బాలరాం, భాస్కర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి సంబంధించి టొకెన్లు పంపిణీ

నర్సీపట్నం : జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ నెల 18న జరుగు ఉచిత సహాయ వైద్య శిబిరానికి సంబందించిన టొకెన్లను, యస్ఎల్ఎఫ్, టియల్ఎఫ్, ఆర్పిలకు శనివారం మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి, అయ్యన్న యువసేన అధ్యక్షులు విజయ్ సతీమణి డాక్టర్ సువర్ణ అందజేశారు. ఈ సందర్భంగా సువర్ణ మాట్లాడుతూ సుమారు 2000 పైచిలుకు ఖర్చుగల వివిధ రకాల వైద్య పరిక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆడవారందరూ ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.





# సిబిఐని అడ్డుకోవడం అక్రమాలు ప్రోత్సహించడమే

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్‌కుమార్

అమలాపురం : రాష్ట్రంలో జరిగే కుంభకోణాలు, అవినీతిపై విచారణ చేయకుండా ఉండేందుకే సిబిఐని అడ్డుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్‌కుమార్ ఆరోపించారు. రాష్ట్రంలో ఏ కుంభకోణం, అవినీతి జరిగినా సిబిఐ విచారణ చేయకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తప్పనిసరి చేస్తుందని అన్నారు. సిబిఐ, ఈడీ, ఐటి వంటి దర్యాప్తు సంస్థలను నిలువరించడం అక్రమాలను ప్రోత్సహించడమేనని అన్నారు. ఒకప్పుడు సీబీఐని కీర్తించిన చంద్రబాబు.. ఇప్పుడు సీబీఐకి రాష్ట్రంలోకి అనుమతి లేదంటూ నిర్ణయం తీసుకోవడం మారోమారు ఆయన అవకాశవాదాన్ని తెలియజేస్తుందన్నారు. జగన్ కేసును కేంద్ర సంస్థలచే విచారణ జరిపితే చంద్రబాబు లొసుగులు బయటపడతాయనే భయంతో, కేసును పక్కదారి పట్టించాలనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుని ఉంటారన్న అనుమానాలకు కలుగుతున్నాయన్నారు. అలాగే చంద్రబాబు సీబీఐ అంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని కేంద్ర సంస్థలు నిగ్గు తెలుస్తున్న వేళ.. ఓ కేంద్ర ప్రభుత్వ సంస్థ విషయంలో ఈ విధంగా వ్యవహారించడం వల్ల ప్రజల్లో పలు అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. రైతుల నుంచి వేల ఎకరాల భూములు బలవంతంగా లాక్కున్నారని, ఆ భూములతో చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఏపీలో దోచేసిన సొమ్మును తెలంగాణ ఎన్నికల్లో ఖర్చు పెడుతూ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు నీతి నిజాయతీపరుడే అయితే, దమ్ముంటే వీటిపైన శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఊసరవెల్లిలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రాజధానికి ఇవ్వలేదని చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2500 కోట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దాదాపు రూ.2 వేల కోట్లు విలువ చేసే బాండ్లు కూడా అమ్మిన సంగతిని వివరించారు. రూ.1.20లక్షల కోట్లు అప్పు తెచ్చారని, ఈ డబ్బు తో ఎక్కడ ఖర్చు చేసారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఎస్పివి ద్వారా పూర్తిగా ప్రత్యేక ప్యాకేజీని కేంద్రం ఇస్తాననా ఎస్పీవి ఎందుకు ఏర్పాటు చేయడం లేదో రాష్ట్ర ప్రజలకు తెలియచేయాలన్నారు. ఎస్పీవి ఉంటే నిధులు దారి మళ్లించేందుకు అవకాశం ఉండదని ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. చేసిన అవినీతికి త్వరలో శిక్ష అనుభవించడానికి సిద్దంగా ఉండాలన్నారు.

# ఓటు నమోదు అవకాశం సద్వినియోగం చేసుకోండి

## -కె.కె.రాజు



విశాఖపట్నం : ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని కనుక 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటర్ గా చేరే అవకాశం ఉందని అర్హులైన వారందరూ ఓటు హక్కు కలిగి ఉండాలని లేనట్లయితే ఈ నెల 19 వ తేదీ లోపు ఆన్ లైన్ లో నమోదుకు అవకాశం ఉందని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. ఈ విషయంలో సహాయం కావాలంటే సీతమ్మధారలో గల మా పార్టీ కార్యాలయంలో సంప్రదించ వచ్చన్నారు.

# షార్ట్ సర్క్యూట్ వల్ల పూరిళ్లు దగ్ధము

- కట్టుబట్టలతో ఒమ్మినాయుడు కుటుంబం
- గ్యాస్ బండ పేలి చిన్నారికి గాయాలు



సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి పంచాయితీలో శనివారం షార్ట్ సర్యూట్‌తో పూరిళ్లు దగ్ధమైంది. ఈ పూరింటిలో ఒమ్మినాయుడు, సన్‌ఆఫ్ గంగయ్య కుటుంబం ఒమ్మివానిపాలెం గ్రామంలో నివసిస్తుంది. అకస్మాత్తుగా శనివారం షార్ట్ సర్క్యూట్ వలన అతని పూరిల్లు దగ్ధమైంది. ప్రాణాపాయం జరగలేదు కాని అగ్ని ప్రమాదంల వలన అతని భూమి డాక్యుమెంట్, కొంత నగదు, వంటపాత్రలు, అవసరమైన వస్తువులు, గ్యాస్ సిలెండర్, బట్టలు అగ్నికి ఆహుతి అయిపోయాయి. ఇతని కుటుంబం కట్టుబట్టలతో మిగిలిపోయారు. ఈ సంఘటనలో గ్యాస్ సిలిండర్ పేలి బద్దలై మైత్రి అనే చిన్నారి గాయపడిందని అక్కడున్న స్థానికులు విలేకర్లకు తెలిపారు.

# టీడీపీ సభ్యత్వ నమోదుకు ప్రతీ కార్యకర్త కష్టపడాలి

భీమునిపట్నం : తగరపువలస టీడీపీ డివిజన్ కార్యాలయంలో టీడీపీ అధ్యక్షులు కొప్పల. రమేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు. టీడీపీ సభ్యత్వ నమోదు సాధ్యమైనంతవరకూ ఎక్కువగా చేయడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవ్వ. వెంకటరావు, వాడ్ర లక్ష్మి, నాయకులు చిలకా నర్సింగరావు,జీరు ఆదిబాబు రెడ్డి, చేట్ ఎల్లయ్యమ్మ రెడ్డి, చంద్రమౌళి, తమ్మిన సూరి బాబు, చేట్ల త్రినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ అభ్యర్థులకు ఎస్జీటీ, స్కూలు అసిస్టెంట్, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

చోడవరం : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ అభ్యర్ధులకు ఎస్జీటీ, స్కూలు అసిస్టెంట్, అన్ని పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అంజేస్తున్నట్లు బి.ఆర్.అంబేద్కర్ ఉపసంచాలకులు మరియు సాంఘిక సంక్షేమ శాఖ ప్రత్యేకాధికారి శనివారం విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటనలో తెలియజేసారు. డిగ్రీ ఉత్తీర్ణులైన ఉత్సాహవంతులైన ఎస్సీ అభ్యర్ధులు విశాఖపట్నంలోని తమ కార్యాలయానికి ఈ నెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. విశాఖ జిల్లాకు చెందిన అభ్యర్ధులై, తమ పూర్తి బయోడేటాతో విద్యార్హత, కులము ఆదాయం, నివాస ధృవపత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, స్వంత చిరునామా గల రెండు ఎన్వలప్ కవర్లు, రెండు పాసుపోర్టు సైజు ఫోటోలు, టి.సి., స్టడీ సర్టిఫికేట్లు నకళ్లు దరఖాస్తుతో జతచేయాలన్నారు. మరిన్ని వివరములకు ఫోన్ నెం. 0891-2551001లో కార్యాలయ పనివేళల్లో సంప్రదించ వచ్చునన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



కొయ్యూరు : మండలంలో రావణాపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఇందిరా గాంధీ విగ్రహానికి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కన్నూరు సత్యనారాయణ పూలమాలు వేశారు. అనంతరం ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జనసేన బాట పట్టడం వలన పార్టీకి నష్టం లేదన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు గతంలో మన్యం అంతా కూడా కాంగ్రెస్ పార్టీతోనే జరిగిదన్నారు. పండా యుగంధర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని భుజన వేసుకుంటారన్నారు. మళ్లీ ఏజెన్సీలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని తెస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే మన్యం అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు అవంతీ కళాశాలలో మహారుద్రాభిషేకం



భీమునిపట్నం : అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పవిత్ర కార్తికమాసం శుక్ల పక్షం ఆదివారం సాయంకాలం ఐదు గంటలకు ఏకాదశి పర్వదినాన అవంతి విద్యాసంస్థల అదినేత అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి. శ్రీనివాసరావు దంపతులు సమక్షంలో లోక కళ్యాణార్ధం కార్తీక మాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని, విత్ర పుణ్య నదీజలాలతో, ద్రవ్యములతో, పుష్పాలలు, మధుర ఫల రసాలతో, కోట్ల నామ సంకీర్తనలతో హిమాలయ నాగ సాధువులచే ఆశీర్వదింపబడిన హిమాలయ నాగసాదు సాంప్రదాయం లో కటిన దీక్షా పరులు గురు పరంపర 100 మంది శిష్య బృదంతో చేసే మహారుద్రాభిషేకం కార్యక్రమం కు ఏర్పాట్లు చేస్తున్నారు.భూమి లోపల సుమారు ఇరవై అడుగుల లోతు నుండి సుమారు రెండు టన్నుల మట్టిని తీసి అనేక సుగంధ ద్రవ్యాలు,వనమూలికల తో ఏడు అడుగుల మృత్తిక శివలింగం కటిన దీక్షతో శివ నామస్పరణ తో తయారు చేయబడుతుందని సాయత్రం ఐదు గంటలకు బారతదేశపు పుణ్య నదీజలాల తో వెయ్య లీటర్లు సుగంధ ద్రవ్యాలు యాబై ఎనిమిది జాతుల పండ్ల రసాలు తో కూడిన సుమారు పదిహేను వందల బిందులతో సహస్ర ఘంటాబి షేకం చేస్తారు. ఈ పూజా కార్యక్రమంకు అవంతి కాలేజ్ ఆవరణలో భారీగా స్టేజ్ ఏర్పాటు చేసారు. అందరికీ కనబడేవిధంగా ఉండేటట్లు స్టేజ్‌ను అమర్చారు. విశాల మైన స్థలం అవడం తో భక్తులు అందరూ వీక్షించేందుకు వీలుగా అన్ని ఏర్పాటులు చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని రకాల ఏర్పాటులు ప్రచార రవాణా సౌకర్యాలు కలిపిస్తున్నామని కళాశాల యాజమాన్యం తెలిపారు,ఈ కార్యక్రమంకు సాయంత్రం 6.10 కు మొదలు పెట్టి రాత్రి 7.40 వరకూ గంటన్నర పాటు అభిషేకం జరుగుతాదని నిర్వాహుకులు తెలిపారు.

ఈ కార్యక్రమం లో కళాశాల జనరల్ సెకరెట్రరీ డాక్టర్ ఎం.ప్రియాంక,మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్,కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎం.నంధీన్,ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్,డైరెక్టర్ ఎస్.విశ్వ ప్రసాద్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దక్షణ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టరు రమణమూర్తిని అభినందించి కృతజతలు తెలుపుతున్న దక్షణ నియోజకవర్గం మైనారిటి విభాగం ప్రెసిడెంట్‌గా నియమితులైన ముజీబు ఖాన్, సిటీ మైనారిటి స్పోక్సు పర్సన్‌గా నియమితులైన అబ్దుల్ అహ్మద్ షేకు మరియు మైనారిటి నాయకులు ఎస్.ఇబ్రాహీం, ఎస్. కమాలుద్దీన్, ఎస్.షీర్, షలీమ్.**

# యాంటీబయాటిక్స్ వాడకంలో అప్రమత్తత అవసరం

## జిమ్‌సర్ అవగాహనా సదస్సులో వైద్యులు



విశాఖపట్నం : రోగ నివారణకు గాను ఉపయోగించే యాంటీ బయోటిక్ ఔషధాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా సత్వర నివారణ చర్యగా అవసరం లేకున్నా వీటిని వాడటం మంచిది కాదని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్యనిపుణులు సూచించారు. ప్రపంచ యాంటీబయోటిక్ అవగాహన వారోత్స వాలలో భాగంగా శనివారం జిమ్‌సర్‌లో జరిగిన సదస్సులో వైద్యులు పాల్గొన్నారు. జిమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు అధ్యక్షతన జరిగిన సదస్సులో జిమ్‌సర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్యామప్రసాద్, మైక్రోబయాలజీ విభాగంకు చెందిన డాక్టర్ పి.హేమప్రకాష్ కుమారి, సామాజిక వైద్య వభాగం అధికారి డాక్టర్ సంజీవ కుమార్, డాక్టర్ శారద, డాక్టర్ తులసీ మాధవి పాల్గొని ప్రసంగించారు.

యాంటీబయాటిక్స్ వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అవసరం మేరకు వాడవలసిన విధానాలను, యాంటీబయాటిక్స్ మితిమిరిన వాడకం వల్ల కలిగే అనర్ధాలను వైద్యులు చర్చించారు.

# ఎయిడ్స్‌పై జూనియర్ కాలేజీలో అవగాహన



సబ్బవరం: మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శనివారం ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్బవరం పిహెచ్‌సి వైద్యాధికారి డా.రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి యువకుడు ఎయిడ్స్‌పై అవగాహన కలిగి వుండాలన్నారు. హెచ్‌ఐవి ఏ విధంగా సోకుతుంది. హెచ్‌ఐవి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. హెచ్‌ఐవి పై యువత అవగాహన కలిగి అప్రమత్తంగా వుండాలని యువకులన కోరారు. అనంతరం ప్రిన్సిపల్ విద్యాప్రభ మాట్లాడుతూ ప్రతి యువతి మారాలని, నైతిక విలువలతో, సత్ప్రవర్తనతో మంచిగా మెలగాలన్నారు. ఐసిటిసి సేవలను మరియు ఎఆర్‌టి మందులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ మోడెస్, లింక్‌వర్కర్ కృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ సన్ స్కూల్ రన్నర్స్



భీమునిపట్నం : ఈ నెల 12 నుండి 14 తేదీల్లో విశాఖపట్నం కొర మండల్ స్టేడియం లో జరిగిన ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్న మెంట్ లో స్థానిక సన్ స్కూల్ విద్యార్థులు రనర్స్ గా నిలిచారు. విజయవాడ లో జరిగే జోనల్ పోటీలకు ఎంపిక అయిందని సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి.శ్రీనివాసరావు తెలిపారు.

ఈ పోటీలల్లో ఆల్ రౌండర్ గా జె.ఎస్.డి.హేమంత్ నిలిచాడు. విద్యార్థులను కోచ్ అరుణ్ కుమార్ లను డైరెక్టర్, ఉపాధ్యాయులు అభినందించారు.

# పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన ఇన్‌ఛార్జ్

భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ మరియు పెద నాగమయ్యపాలెం గ్రామాల్లో శనివారం గ్రామ వికాసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రెండు పంచాయతీల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ చిక్కాల. విజయ్ బాబు భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డి.ఏ.ఎన్. రాజు , జడ్పీటీసీ అప్పారావు , వైస్ ఎంపీపీ గరికిన నాగమణి పరశురామ్, యరబాల అనిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్కా పాన్ మసాలా అమ్మకాలపై కఠిన చర్యలు

## ఆర్డీవో విశ్వేశ్వరరావు



నర్సీపట్నం : డివిజన్‌లో గుట్కా మసాలా లేదా నికోటిన్‌తో తయారుచేసిన చాక్లెట్లు వంటి నిషేధిత పదా ర్థాలు అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నర్సీ పట్నం ఆర్డీవో వి. విశ్వేశ్వరరావు అధి కారులను ఆదేశించారు. శని వారం తన చాంబర్లో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి హాని చేసే ఈ పదార్ధాలు తయారుచేయడం నిల్వచేయడం రవాణా చేయడం లేదా అమ్మడం వంటివి చట్టరీత్యా నేరంగా పరిగణించాలన్నారు. విస్త అతంగా తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రవాణా, లేబరు శాఖల అధి కారులు అప్రమత్తంగా ఉంటూ వీటిని అరికట్టారన్నారు. నికోటిన్ తో కూడుకున్న ఎటువంటి పదార్థాలు మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని, ఈ విషయాన్ని ప్రజ లకు తెలియజేసి వారి సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి. సంజీవరావు, సహాయ లేబరు అధికారిణి ఎం.రమ్య, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, టౌన్ ఎస్పై అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న మండల సర్వసభ్య సమావేశం

కొయ్యూరు : ఈ నెల 20వ తేదీ మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ రహమాన్ తెలిపారు. అన్ని 10 గంటలకు జరుగుఈ సమావేశంకు అన్ని శాఖల అధికారులు వారి వారి వివరాలతో హాజరు కావాలన్నారు.

# సాగునీటి యాజమాన్యంపై శిక్షణ



గొలుగొండ : ప్రధానమంత్రి కృషి సంచార యోజన పథకం ద్వారా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయంలో సమర్ధ సాగునీటి యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు వి.మోహనరావు ప్రస్తుత పరిస్థితులను సాగునీటి ఆవస్యకత, వివిధ పంటలలో సాగునీటి యాజమాన్యంపై వ్యవసాయశాఖ అమలు చేయు పథకాలను తెలియజేశారు. నాతవరం మండల వ్యవసాయాధికారి చిరంజీవి రైతులకు వరి, రబీలో సాగు చేయు పంటలపై అపరాలు సాగునీటి యాజమాన్యం యొక్క అవశ్యకత వివరించారు. ఈ కార్యక్రమంలోటి.మధుసూధనరావు, ఆత్మ బిటిఎమ్ చిటెకల లక్ష్మీ కిషోర్, ఎఇఒ సురేష్ కృష్ణ,వెంకటేష్, కుమారి, గురుప్రియ, కొల్లు రాంబాబు, అప్పారావు పాల్గొన్నారు.


## బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా ప్రజలు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, విశాఖపట్నం జిల్లా, రామలక్ష్మణపురం, చినగదిలి డోర్.నెం.18-3-67/1 కా॥లు తమ్మినైన బాబూరావు గారి భార్య తమ్మినైన అనురాధ అను నేను తేది 10-08-2018న విశాఖపట్నం, హనుమంతువాక నుండి మధురవాడకు ఆటోలో ప్రయాణం చేయుచుండగా మార్గమధ్యలో నా లెదరు బ్యాగు పోయినది. ఆ బ్యాగులో నా ఇంటి తాలుకు అనగా విశాఖపట్నం జిల్లా, జి.వి.యం.సి. పరిధి, టి.యస్.నెం.51/182, పెదవాల్తేరు, డోర్.నెం.8-1-46/1 గల స్థిరాస్తికి సంబంధిత విలువైన డాక్యుమెంట్లు క్రయ దస్తావేజు **నెం.4021/1988** మరియు ఈ క్రయ దస్తావేజుకు సంబంధిత సవరణ క్రయదస్తావేజు **నెం.6608/1989**ర్లు కలవు.

సదరు పై ఉదహరించిన డాక్యుమెంట్లుతో ఉన్న లెదరు బ్యాగు ఎవ్వరికైననూ దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు గాని, ఫోన్ నెంబరుకు గాని తెలియపరచవలెను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

**ఇట్లు**
**తమ్మినైన అనురాధ**
**W/o. తమ్మినైన బాబురావు**
**డోర్ నెం. 18-3-67/1**
**రామలక్ష్మణపురం, చినగదిలి,**
**విశాఖపట్నం.**
**Cell : 9030017799**

# జర్నలిస్టులను సత్కరించిన చైల్డ్‌లైన్



యానాం వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులను ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీ (చైల్డ్‌లైన్) బృందం సత్కరించారు. శనివారం రాత్రి స్థానిక జిక్రియా నగర్‌లో చైల్డ్‌లైన్ కార్యాలయంలో జాతీయ జర్నలిస్టు దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులను దుశ్శాలువ, మెమోంటాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చైల్డ్‌లైన్ గౌరవ అధ్యక్షులు నున్నా రామక్రిష్ణారావు మాట్లాడుతూ చైల్డ్‌లైన్ చేసే సేవా కార్యక్రమాలను పత్రికల ద్వారా ప్రజలలోకి తీసుకువెళ్ళి మంచి గుర్తింపు తీసుకువచ్చారన్నారు. జర్నలిస్టులు చేసే సేవ ఎనలేనిదని వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోయి నిరంతరం సమాచార అన్వేషణలో వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

ఈ సభలో చైల్డ్‌లైన్ అధికారి డాక్టర్ సీతారామక్రిష్ణ మాట్లాడుతూ తాను ఎన్నోజిల్లాలు తిరిగి చైల్డ్‌లైన్ ద్వారా చేసిన కార్యక్రమాలకన్నా యానాంలో చేసిన సేవలను జర్నలిస్టులు ప్రముఖంగా ప్రచరించి తనకు ఎంతో గుర్తింపు తీసుకు వచ్చారన్నారు. యానాం జర్నలిస్టుల వలనే తనకు అనేకచోట్ల నుండి సేవా కార్యక్రమంలో పాల్గొనటానికి ఆహ్వానాలు అందుతున్నా యన్నారు. తాను యేడాది నుండి యానాంలో చేస్తున్న సేవలకు చైల్డ్‌లైన్ సంస్థ ప్రోత్సాహంతో పాటు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్ర మణ్యే శ్వరరావు అధికారుల ప్రోత్సాహంవలనే అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

జర్నలిస్టులకు సంస్థ ఎప్పుడూ వెనువెంట ఉంటుందని ఏ సహాయం కావాలన్నా చేయ డానికి ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ ప్రతినిధులు ప్రియంకా, శ్రీదేవి, శ్రీనివాసు, శ్రీలక్ష్మీ, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి

## - వైద్యాధికారి నాయక్



యలమంచిలి: యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిని ఉన్నతాధికారి బి.కె. నాయక్ అకస్మాత్తుగా సందర్శించారు. శనివారం ఉదయం ఆసుపత్రికి వచ్చిన ఆయన వైద్యాధికారుల హాజరు పట్టికని చూసారు. వైద్యులు అందరూ ఆసుపత్రికి సమయానికి రావాలని చెప్పారు. అన్ని వార్డుల్లో తిరిగి పరిశు భ్రతను తనిఖీ చేశారు. అలాగే రక్త పరీక్ష శాలలో శుభ్రతను మరుగుదొడ్లను పరిశుభ్రముగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, అలాగే సర్జరీలు కూడా ఆసుపత్రిలో జరుగుతున్నాయని, ప్రజలు అందరూ వినియోగించుకోవాలని చెప్పారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో ఎటువంటి అసౌకర్యాలు ఉన్నా సంబధిత ఉన్నత అధికారులకు ఫిర్యాదు చెయ్యాలని చెప్పారు.

## సభ్యత నమోదుకు విశేష స్పందన

# టిడీపీపై ప్రజలకు అశేషమైన నమ్మకం

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వస్తోంది. పెద్ద సంఖ్యలో ప్రజలు సభ్యత్వ తీసుకుంటున్నారు. 20వ వార్డులో బొట్టా పరదేశీయాదవ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదుకు భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. టిడిపీతోనే పేద ప్రజలకు భరోసా అని ప్రజల్లో అశేషమైన నమ్మకం ఏర్పడిందన్నారు. నాలుగేళ్లల్లో ప్రతీ క్షణం పేదల కోసమే ప్రభుత్వం పనిచేసిం దన్నారు.

2014 ఎన్నికల్లో ఘన విజయం అందించిన ప్రజల రుణం తీర్చుకుంటామని స్పష్టం చేశారు. బొట్టా పరదేశీయాదవ్, వినయ్, ఆచారి, శైలజ్, సింగంపల్లి కొండలరావు, చిన్నమ్మలు, నర్సయమ్మ, కట్టారాజు పాల్గొన్నారు.

# నేత్ర దృష్టిని మెరుగుపరిచేందుకు కళ్ళజోళ్ళు

## ఉచిత పంపిణీకి సహకరించిన అజయ్ రెడ్డి



కాకినాడ : నేత్ర దృష్టి మెరుగుపరిచేందుకు కళ్ళు జోళ్ళు సహకరిస్తాయని లేక్ వ్యూ పెట్రోల్ బంక్ అధినేత కర్రీ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాకినాడ రామకృష్ణ రావు పేటలో మదర్ థెరిస్సా పాఠశాలలో రెడ్డి సంక్షేమ సంఘం కాకినాడ ఆధ్వర్యంలో బోయి అజయ్ రెడ్డి సౌజన్యంతో జరిగిన కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు సరి అయిన దృష్టి కళ్ళజోడు తో సాధ్యమన్నారు. ఈనెల 4వ తేదీన జరిగిన మెగా హెల్త్ క్యాంపులో గుర్తించబడిన సుమారు 180 మంది పేదలకు కళ్ళజోళ్ళను తయారు చేయించి పంపిణీ చేసేందుకు సంఘం కోశాధికారి అజయ్ రెడ్డి సహకరించినందుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. రెడ్డిసంక్షేమ సంఘం కాకినాడ అధ్యక్షుడు అచ్యుత రామారెడ్డి, చిరంజీవి రెడ్డి, రవి రెడ్డి, మాచారెడ్డి కె.పి రెడ్డిఅబ్బాయి రెడ్డి, యోగివేమన మందిరం రెడ్డి సంక్షేమ సంఘం సభ్యుడు ఎస్ కె రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అజయ్‌రెడ్డి సేవలను కొనియాడారు.

# ఎన్‌సిసి విద్యార్థుల సామాజిక సేవ

పెద్దాపురం: తల్లిదండ్రులు లేని, అనాధ బాల, బాలికలను వసతిగృహంలో చేర్చి, వారి సంరక్షణ, ఉపాధికీ తోడ్పడాలన్న లక్ష్యంతో పెద్దాపురం మహారాణీ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు "నేషనల్ కమ్యునల్ హార్మాని" ద్వారా పెద్దాపురం మెయిన్ రోడ్డులో నిధులు సేకరణ చేస్తున్నారు. సుమారు 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు పెద్దాపురంలో సామర్లకోటలో పలు ప్రదేశాలలో నిధులు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ ఎం. కృష్ణారావు, ఎన్‌సిసి ఆఫీసర్ మాట్లాడుతూ వారంలో ఒక రోజు ప్రతి శనివారం మధ్యాహ్నం 4 నుండి 5 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని దీని ద్వారా వసూలైన నిధిని పేద పిల్లల ఆరోగ్యం, విద్య, ఉపాధికి ఖర్చు చేస్తామని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో స్వచ్ఛ భారత్ కార్యమ్రం కూడా కళాశాల విద్యార్థులు నిర్వహిస్తారని కెప్టెన్ కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతి వ్యాపార సంస్థల వద్దకు వెళ్ళి సహాయనిధిని వసూలుచేశారు.

# చంద్రన్న పసుపు-కుంకుమ, వడ్డీమాఫీ

పెద్దాపురం: గ్రామాల్లో మౌళిక వసతులు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శనివారం మండలంలోని తాటిపర్తి గ్రామంలో 20 లక్షలతో నిర్మించ తలపెట్టిన సామాజిక భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామాల్లో త్రాగునీరు, సిసిరోడ్లు, డ్రైనేజీలు, పంచాయతీ, అంగన్‌వాడీ, సామాజిక భవనాలు, తదితర అభివృద్ధి పనులను చేపట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతాంగాన్ని ఆధుకునే దిశగా రూ. 1600 కోట్లతో నిర్మించిన పురుషోత్తమ ఎత్తిపోతల పథకం, గోదావరి జలాలను, ఏలేరులో అనుసంధానం చేయడం ద్వారా మెట్ట ప్రాంత రైతాంగానికి రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు అందించగలిగామని చెప్పారు. ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ముందుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో గుడా సంస్థ సభ్యులు ఎలిశెట్టినాని, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు కందుల విశ్వేశ్వరరావు, మాజీ సర్పంచులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందు గ్రామంలో మంత్రి పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా మేరి బెట్స్‌మెక్లారిన్ 173 వసంతాల వేడుకలు



కాకినాడ : రాయల్ లేడి మేరీబెట్స్ మెక్లారిన్ 173వ వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిబిసియన్‌సి అధ్యక్షుడు డా.ముత్తాబత్తుల రత్నకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సిబియం కాపౌండ్‌లో ఎంబియం కన్వెషన్‌హాలు నందు నిర్వహించిన ఈ వేడుకలలో మేరీ బెట్స్ మెక్లారిన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ వేడుకలకు మాలమహానాడు అధ్యక్షుడు రొక్కం శ్యామ్‌దయాకర్ ముఖ్యఅతిధిగా విచ్చేసి మేరీబెట్స్ మెక్లారిన్‌సేవలు కొనియాడారు. అనంతరం సంస్థ అధ్యక్షులు ముత్తాబత్తుల రత్నకుమార్ మాట్లాడుతూ ఈ సంస్థను మేరీబెట్స్ మెక్లారిన్ ముగ్గురు విద్యార్థులతో ప్రారంభించారని అయితే ఈనాడు లక్షమంది బాలికలకు విద్యానందించిం దన్నారు. అనంతరం సంస్థ ఉపాధ్యక్షురాలు హేమలత ప్రార్ధనతో ముగించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, డి.రాజు, డి.ప్రేమాజీ, దేవి, అనితా మార్తాండ, డి.పాప, విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

# గుట్కా పాన్ మసాలా అమ్మకాలపై కఠిన చర్యలు

## ఆర్డీవో విశ్వేశ్వరరావు



నర్సీపట్నం: డివిజన్‌లో గుట్కా మసాలా లేదా నికోటిన్ తో తయారుచేసిన చాక్లెట్లు వంటి నిషేధిత పదార్థాలు అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం ఆర్డీవో వి. విశ్వేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం తన చాంబర్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి హాని చేసే ఈ పదార్థాలు తయారు చేయడం నిల్వచేయడం రవాణా చేయడం లేదా అమ్మడం వంటివి చట్టరీత్యా నేరంగా పరిగణించాలన్నారు. విస్తృతంగా తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రవాణా, లేబరు శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ వీటిని అరికట్టాలన్నారు. నికోటిన్ తో కూడుకున్న ఎటువంటి పదార్థాలు మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసి వారి సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి. సంజీవరావు, సహాయ లేబరు అధికారిణి ఎం.రమ్య, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, టౌన్ ఎస్సై అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న మండల సర్వసభ్య సమావేశం

కొయ్యూరు : ఈ నెల 20వ తేదీ మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రహమాన్ తెలిపారు. అన్ని 10 గంటలకు జరుగు ఈ సమావేశంకు అన్ని శాఖల అధికారులు వారి వారి వివరాలతో హాజరు కావాలన్నారు.

# చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో ఎఎన్ఎంఎస్‌లకు అవగాహన కార్యక్రమం



యానాం: యానాం జనరల్ ఆసుపత్రిలో చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో ఎఎన్ఎంఎస్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాస్పిటల్ డిప్యూటీ డైరెక్టర్ ఎంవి ఎస్ ప్రసాద్, జెజెబి మెంబర్ నున్న రామకృష్ణరావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ సీతారామకృష్ణ, పాల్గొన్నారు. ముందుగా చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ ఎన్. ప్రియాంక చైల్డ్‌సే దోస్తీ ప్రోగ్రాం ప్రాముఖ్యతను గురించి వివరించి చైల్డ్‌లైన్ రిస్ట్‌బ్యాండ్స్‌ను ఎఎన్ఎంఎస్‌లకు వేసి హింస, దోపిడీ, అత్యాచారాలను వ్యతిరేకిస్తూ బాలల హక్కుల పరిరక్షణకై చైల్డ్‌లైన్ 1098కి ఫోన్‌చేసి తెలుపుతానని, ఆపదలో ఉన్న బాలలకు అండగా రక్షణగా ఉంటానని ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలతో ఎక్కువ సమయం గడిపేది ఎఎన్ఎంఎస్‌లు ఇక్కడ విన్న విషయాలు ప్రజలకు చేరువ చేయాలి అన్నారు. అనంతరం రామకృష్ణ, సీతారామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఇంటర్నెట్ వినియోగం అందరికీ అందుబాటులో ఉందని కావున అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ఆడవాళ్ళు ఎక్కువ సైబర్ బుల్లింగ్ ద్వారా హింసకు గురవుతున్నారు అని వాటికి సంబంధించి జాగ్రత్తలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎల్.హెచ్. వి. శశికళ, 32 మంది ఎఎన్ఎంఎస్‌లు మరియు చైల్డ్‌లైన్ టిం జి తాతారావు, హెచ్ నూకరత్నం, ఎస్. విజయలక్ష్మీ, రవితేజ పాల్గొన్నారు.

# నేడే రోశయ్య నగరానికి రాక

## భారీఎత్తున సామూహిక షష్టిపూర్తి , కార్తీక వనసమారాధన



కాకినాడ: స్థానిక మధురానగర్ వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న స్థానిక ఇంద్రపాలెం వంతెన వద్ద వున్న లేడీస్ క్లబ్‌లో భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెద్ది రత్నాజి, సంఘం అధ్యక్షులు తెలుగుంట సుబ్రహ్మణ్యం సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మరియు తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కె. రోశయ్య తోపాటు విశిష్ట అతిధులుగా ఎమ్.ఎల్.సి. కె. వీరభద్రస్వామి, ఎపి. ఐ.ఐ.సి మాజీ ఛైర్మన్ శ్రీకాకుళపు శివరామ సుబ్రహ్మణ్యంలు నగరనానికి వస్తున్నారు. ఆర్యవైశ్య దంపతులకు సామూహిక షష్ఠిపూర్తి మహోత్సవ కార్యక్రమాన్ని భారీస్థాయిలో నిర్వహిస్తున్నామని దీనిలో102 మంది దంపతులను ఎంపికచేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా 22వ ఆర్యవైశ్య కార్తీక వనసమారాధన నిర్వహించడం జరుగుతుందని, శ్రీ రమాసహేత శ్రీ సత్యన్నారాయణ స్వామి వ్రతం కూడా నిర్వహించడం జరుగుతుందని పెద్ది రత్నాజి చెప్పారు. గౌరవ అతిధులుగా మాజీ మంత్రి ముత్తాగోపాలకృష్ణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కె. మాణిక్యాలరావు, ఆర్యవైశ్య ప్రముఖులు ఎమ్. సత్యప్రసాద్, ఎమ్. శ్రీనివాసులతోపాటు పలువురు పాల్గొంటున్నారని తెలిపారు. అదేవిధంగా షష్టిపూర్తి విశిష్టతపై వెంపరాల వరప్రసాద శర్మ ప్రసంగిస్తారని, గణపతి హెూమం కార్యక్రమం కూడా నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పట్టణ చరిత్రలో ఈ వేడుకలు సువర్ణాక్షరాలతో లిఖించబడే విధంగా గతంలోను నిర్వహించడం జరిగిందని అదే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని భారీస్థాయిలో నిర్వహిస్తున్నామని రత్నాజి వివరించా రు. కార్యక్రమ నిర్వహణకు గాను 6 ప్రత్యేక కమిటీలను నియమించడం జరిగిందని వివరించారు.

# సాగునీటి యాజమాన్యంపై శిక్షణ

గొలుగొండ : ప్రధానమంత్రి కృషి సంచార యోజన పథకం ద్వారా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయంలో సమర్ధ సాగునీటి యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు వి.మోహనరావు ప్రస్తుత పరిస్థితులను సాగునీటి ఆవస్యకత, వివిధ పంటలలో సాగునీటి యాజమాన్యంపై వ్యవసాయశాఖ అమలు చేయు పథకాలను తెలియజేశారు. నాతవరం మండల వ్యవసాయాధికారి చిరంజీవి రైతులకు వరి, రబీలో సాగు చేయు పంటలపై అపరాలు సాగునీటి యాజమాన్యం యొక్క అవశ్యకత వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి.మధుసూధనరావు, ఆత్మ బిటిఎమ్ చిటెకల లక్ష్మీ కిషోర్, ఎఇఒ సురేష్ కృష్ణ, ఎంపిఇఒలు వెంకటేష్, కుమారి, గురుప్రియ, గ్రామపెద్ద కొల్లు రాంబాబు, పంచాయితీ కార్యదర్శి అప్పారావు పాల్గొన్నారు.

## మినీ కేంద్రాల అంగన్వాడీ వర్కర్లకు

# ఎన్‌హేన్స్‌మెంట్ వేతనం ఇవ్వాలి

## అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు



నర్సీపట్నం : మినీ అంగన్వాడీ కేంద్రాల అంగన్వాడీ వర్కర్లకు జిఒ ఎంఎస్ నెంబరు.27 ప్రకారం జులై 2013 నుండి మార్చి 2015 వరకు రావల్సిన ఎన్‌హేన్స్‌మెంట్ గౌరవ వేతనం విడుదలకు కృషి చేయాలని అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు కోరారు. శనివారం స్థానిక సిడిపిఒ ఎం.శ్రీకళను మినీ వర్కర్లతో కలిసి జిఒ నకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మినీ కేంద్రాల్లో పని చేస్తున్న అంగన్వాడీ వర్కర్లలో 90శాతం మందికి ఈ గౌరవ వేతనం అందకపోవడం దారుణమైనదిగా పేర్కొన్నారు. రూ.1500 గౌరవ వేతనం వీరికి చెల్లిస్తున్న తరుణంలో రూ.750 అదనంగా చెల్లించాలని ప్రభుత్వం జిఒ విడుదల చేసింద న్నారు. 2235-02- 102-06-09- 280- 283 అనే హెడ్‌ఆఫ్ అకౌంట్‌లో వీరికి సంబంధిచి సదరు నగదు విడుదల చేసుకోవాలని జీఒలు స్పష్టంగా పేర్కొన్నారన్నారు. ఇప్పటికి ఏఐటి యుసి కృషితో భీమిలి, వి.మాడుగుల తదితర ప్రాజెక్టులలో వర్కర్లకు సిడిపిఒలు పంపిణీ చేశారన్నారు. అంగన్వాడీ వర్కర్లు అందరికీ సమాన పనికి సమాన వేతనం అనే నినాదంతో వీరందరికి మెయిన్ కేంద్రాల వర్కర్లతో సమాన వేతనాలు ఇవ్వాలనే డిమాండ్‌ను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయా పని, టీచర్ పని రెండు చేస్తున్న వారిని గుర్తించాలని ప్రభు త్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మినీ వర్కర్లు దేవి, సంఘం నాయకులు కె.కృష్ణవేణి, ఎన్.మణి, సత్య తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## టాక్సీవాలా రివ్యూ



విజయ్ దేవరకొండ 'గీత గోవిందం'తో సంచలన విజయాన్ని సొంతం చేసుకొన్నారు. అప్పటిదాకా యువతరానికే చేరువైన ఆయన గోవింద్‌గా కుటుంబ ప్రేక్షకులకూ నచ్చేశారు. ఆ తర్వాత వచ్చిన 'నోటా' మెప్పించలేకపోయింది. తిరిగి ఫామ్‌ని అందుకోవడమే లక్ష్యంగా 'టాక్సీవాలా'తో ప్రేక్షకుల ముందుకొచ్చారు విజయ్. ఈ చిత్రం విడుదలకి ముందే పలు అవాంతరాల్ని ఎదుర్కొంది. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకోకముందే లీక్ అయింది. అయినా చిత్రబృందం సినిమాపై నమ్మకంతో ప్రచార కార్యక్రమాల్ని చేపట్టి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. మరి ఈ చిత్రంతో విజయ్ తిరిగి ఫామ్ అందుకొన్నారా? 'టాక్సీవాలా' ఎలా ఉన్నాడు? తెలుసుకుందాం..

కథేంటంటే: శివ (విజయ్ దేవరకొండ) ఓ నిరుద్యోగి. నగరంలో ఉన్న తన బాబాయ్ (మధునందన్) దగ్గరికి చేరుకుని ఆయన సాయంతో ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తుంటాడు. కానీ ఏ ఉద్యోగం నచ్చదు. అందుకే క్యాబ్ డ్రైవర్‌గా మారతాడు. సొంతంగా ఓ సెకండ్ హ్యాండ్ కారు కొనుక్కుని దాన్నే జీవనోపాధిగా మార్చుకుంటాడు. ఆ కారు రాకతో శివ జీవితం మలుపు తిరుగుతుంది. అంతా సవ్యంగా సాగిపోతున్న దశలో ఆ కార్లో దెయ్యం ఉందనే విషయం తెలుస్తుంది. అంతలోనే ఆ దెయ్యం ఓ డాక్టర్ (ఉత్తేజ్)ని చంపేస్తుంది. దాంతో భయపడిపోయిన శివ తనకి కారు అమ్మిన యజమాని ఇంటికి వెళ్తాడు. అక్కడికి వెళ్లాక చావు బతుకుల్లో ఓ ప్రొఫెసర్ కనిపిస్తాడు. అతని ద్వారా కారులో ఉన్న దెయ్యం తాలూకు వివరాలు తెలుస్తాయి. అసలింతకీ ఆ దెయ్యం వెనక కథేమిటి? ఎందుకు డాక్టర్‌ని చంపేసింది? ఆ కారు ఎవరిది? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



ఎలా ఉందంటే: తెలుగు తెరకు పరిచయమున్న కథే ఇది. ఈమధ్య తక్కువయ్యాయి కానీ... ఇదివరకు ఇంట్లో దెయ్యం, బంగళాలో దెయ్యం అంటూ వాటి చుట్టూ నడిచే కథలు తరచుగా ప్రేక్షకుల ముందుకొచ్చేవి. ఇలాంటి కాన్సెప్ట్‌లు తెలుగులో మంచి విజయాల్ని సొంతం చేసుకున్నాయి. ఇక్కడ ప్రత్యేకత ఏంటంటే దెయ్యం టాక్సీలో ఉండటం. దాని చుట్టూ కొత్తగా హాస్యం పండించే ప్రయత్నం చేశారు. ఆస్ట్రల్ ప్రొజెక్షన్ అంటూ ఆత్మని శరీరంతో వేరు చేయొచ్చనే విషయాన్ని జోడించి ఈ చిత్రానికి సైన్స్ ఫిక్షన్ టచ్ ఇచ్చిన విధానం కూడా బాగుంది. మంచి కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రమిది. దర్శకుడు కథని నడిపిన విధానం బాగుంది. హాస్యం కోసమని, హీరోయిజం కోసమని కథని విడిచి ఎక్కడా సాము చేయలేదు. తొలి సగభాగం కథంతా కూడా హాస్యంతో సాగుతుంది. అక్కడక్కడా సన్నివేశాలు కాస్త నిదానంగా సాగుతున్నట్టు అనిపించినా... క్రమం తప్పకుండా హాస్యం పండించడం మాత్రం మరిచిపోలేదు. దాంతో సన్నివేశాలు సరదాగా సాగిపోతాయి. కారులో ఉన్న దెయ్యం ఎప్పుడైతే విజృంభించడం మొదలుపెడుతుందో అప్పట్నుంచి కథ ఆసక్తికరంగా మారుతుంది. ద్వితీయార్థంలో కారులో దెయ్యం ఎందుకుందనే విషయాలతో పాటు.. శిశిరగా మాళవిక నాయర్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ప్రేక్షకుల్ని కట్టిపడేస్తాయి. విజయ్ దేవరకొండ, మధునందన్‌తోపాటు, హాలీవుడ్ పాత్ర కలిసి చేసే సందడి నవ్విస్తుంది. ద్వితీయార్థంలో కారు యజమాని ఇంట్లోనూ, మార్చురీ గది నేపథ్యంలోనూ వాళ్లు చేసే హంగామా ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్విస్తుంది. కథానాయకుడు, ఆయన కుటుంబం నేపథ్యంలో వచ్చే పతాక సన్నివేశాలు సాదాసీదాగా అనిపిస్తాయి.



ఎవరెలా చేశారంటే: విజయ్ దేవరకొండ మరోసారి తన పాత్రలో ఒదిగిపోయారు. తన పాత సినిమాల తాలూకు ఇమేజ్‌తో సంబంధం లేకుండా పాత్రలో ఎలా కనిపించాలో అలాగే చేశారు. కథానాయిక ప్రియాంక జవాల్కర్ పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. కానీ ఆమె తెరపై కనిపించిన విధానం మాత్రం బాగుంది. మాళవికా నాయర్ పాత్ర సినిమాకి కీలకం. సిజ్జు, ఉత్తేజ్ ప్రతినాయకులుగా కనిపిస్తారు. రవివర్మ, రవిప్రకాష్ , కల్యాణిలు కూడా కీలకపాత్రల్లో కనిపిస్తారు. యమున పాత్ర పరిమితమే అయినా బాగుంది. మధునందన్‌తోపాటు హాలీవుడ్ పాత్ర చేసిన యువ నటుడు వినోదాన్ని పండించే బాధ్యతని చక్కగా మోశారు. సాంకేతికంగా సినిమా బాగుంది. జేక్స్ బిజోయ్ సంగీతం, సుజీత్ ఛాయాగ్రహణం సినిమాకి ప్రధానబలం. మాటే వినదుగా బాణీతోపాటు, తెరపై దాన్ని తీర్చిదిద్దిన విధానం కూడా బాగుంది. శ్రీజిత్ సన్నివేశాల కూర్పు బాగా కుదిరింది. యువీ క్రియేషన్స్, జీఏ2 సంస్థల స్థాయిలో నిర్మాణ విలువలున్నాయి. యువ దర్శకుడు రాహుల్ సంక్రిత్యాన్ కాన్సెప్ట్‌ని అల్లుకున్న విధానం, దాన్ని తెరపైకి తీసుకురావడంలో స్పష్టత మెచ్చుకోదగిన రీతిలో ఉంది.

## ఒకరితో డేటింగ్, మరొకరితో పెళ్లి..



స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ ముద్దుల కుమార్తె సారా అలీఖాన్ కేదర్ నాథ్ చిత్రంతో హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారం కోసం కాబోలు.. టీవీల్లో తెగ రచ్చ చేస్తోంది. ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న హీరోయిన్లు ఎవరైనా కాస్త సైలెంట్ గా ఉంటారు. కానీ సైఫ్ కూతురుకి ఒళ్ళంతా వెటకారం టన్నుల కొద్దీ ఉన్నట్లు ఉంది. ఆమె మాట్లాడే ప్రతి మాటకు పక్కనున్నవారు పగలబడి నవ్వేస్తున్నారు. కాఫీ విత్ కరణ్, రెడ్ ఎఫ్ఎమ్ షోలలో సారా అలీఖాన్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. సారా అలీఖాన్ బాలీవుడ్ లోకి రాకముందు సైఫ్ కుమార్తెగా, అందాల యువతిగా అందరిని ఆకర్షించింది. కానీ పెద్దగా ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. కేదర్ నాథ్ చిత్ర ప్రచారం కోసం పలు షోలలో పాల్గొంటోంది. ఆమె అందమైన పలుకులు వింటుంటే సైఫ్ కూతురు ఇంత మాటకారా అని అనిపించక మానదు. ఎలాంటి విషయం గురించి అయినా సిగ్గు, బెణుకు లేకుండా సరదాగా మాట్లాడేస్తోంది. ఒకరితో డేటింగ్, మరొకరితో పెళ్లి కాఫీ విత్ కరణ్ షోలో సారా అలీఖాన్ చేసిన వ్యాఖ్యలు సరదాగా ఉంటూనే వైరల్ అవుతోంది. ఈ వీడియోని సోషల్ మీడియాలో నెటిజన్లు తెగ షేర్ చేస్తున్నారు. నాకు రణబీర్ కపూర్ ని పెళ్లి చేసుకోవాలని ఉంది. కానీ డేటింగ్ మాత్రం అతడితో చేయను. డేటింగ్ చేయాలను కుంటే కార్తీక్ ఆర్యన్ తో చేస్తా అంటూ హాట్ కామెంట్స్ ని చాలా సరదాగా చెప్పేసింది. డబ్బులుంటే తీసుకెళ్లొచ్చు తన తండ్రిని పక్కన పెట్టుకునే సారా ఈ వ్యాఖ్యలు చేసింది. సైఫ్ అలీఖాన్ కూడా అంటే సరదాగా స్పందించాడు. కార్తీక్ ఆర్యన్ తో డేటింగ్ చేస్తా అని సారా అనగానే.. అతడి వద్ద అంత డబ్బు ఉందా అని సైఫ్ అనడంతో కరణ్ పగలబడి నవ్వేశాడు. నీ వద్ద డబ్బు ఉన్నా ఈమెని డేటింగ్ కు తీసుకుని వెళ్ళవచ్చు అని సైఫ్ కరణ్ తెలిపాడు. మీరలా మాట్లాడకూడదు.. చాలా తప్పు అంటూ సారా సిగ్గుపడుతూ తండ్రిని వారించింది. తన కుమార్తెతో పెట్టుకుంటే పర్సు ఖాళీ అవుతుందని సైఫ్ ఇలా పరోక్షంగా చెప్పాడు.

## లవ్.. సెక్స్.. 15 ఏట నుంచే.. తమన్నా



టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో హిట్లు లేక టాప్ రేసులో తమన్నా భాటియా వెనుకపడింది. తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ప్రస్తుతం క్వీన్ రీమేక్ దటీజ్ మహాలక్ష్మి, నెక్ట్స్ ఏంటీ అనే చిత్రాలతో ముందుకొస్తున్నది. బాలీవుడ్ దర్శకుడు కునాల్ కోహ్లీ దర్శకత్వం వహించిన తెలుగు చిత్రం నెక్ట్స్ ఏంటీ సినిమా టీజర్ రిలీజ్ కార్యక్రమం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ.. స్క్రిప్టు, తన పాత్ర నచ్చడంతోనే నెక్స్ ఏంటీ సినిమాలో నటించాని అన్నారు. ఇంకా ఆమె ఏమన్నారంటే.. టాలీవుడ్‌లో చాలాకాలంగా నటిస్తున్నప్పటికీ.. నాకు రాజమౌళి రూపొందించిన బాహుబలి సినిమా ద్వారానే గుర్తింపు లభించింది. కేవలం నాకే కాదు టాలీవుడ్ సినిమాలకు కూడా దేశవ్యాప్తంగా ఆదరణ పెరిగింది. తెలుగు సినిమాలు రిలీజైతే ఎప్పుడెప్పుడూ చూడాలని అందరూ ఎదురు చూస్తున్నారు. టాలీవుడ్ సినిమాలు హవా భారతీయ సినిమాకు టాలీవుడ్ దిశానిర్దేశం చేస్తున్నది. ఇటీవల కాలంలో వచ్చిన అర్జున్ రెడ్డి, =ఆ 100, గూఢచారి చిత్రాలు అందుకు సాక్ష్యంగా నిలిచాయి అని తమన్నా పేర్కొన్నారు. 15 ఏట నుంచే యాక్టింగ్ నా 15వ ఏటనే సినిమాల్లో నటించడం ప్రారంభించాను. నేను సంప్రదాయ కుటుంబానికి చెందిన దానిని. నా కుటుంబ సభ్యులతో కలిసి సినిమాలు చూస్తాను. అలాంటి పరిస్థితుల్లో నెక్ట్స్ ఏంటి మూవీ స్క్రిప్టు నా వద్దకు వచ్చింది. అది చదివినప్పుడు లవ్.. సెక్స్.. లవ్.. సెక్స్ అనే పదాలే కనిపించాయి. తొలిసారి నాకు సరిపడే సినిమా అనిపించింది అని తమన్నా పేర్కొన్నారు నెక్ట్స్ ఏంటీ సినిమా నెక్ట్స్ ఏంటీ సినిమా రొమాంటిక్ ప్రేమ కథా చిత్రం. కునాల్ కోహ్లీతో పనిచేసే అవకాశం రావడం నిజంగా అదృష్టం. ఒకవేళ ఈ సినిమాలో నటించే అవకాశం దక్కకపోతే జీవితంలో చాలా కోల్పోయేదానిని అని తమన్నా పేర్కొన్నారు. సందీప్ కిషన్, నవదీప్‌తో నెక్ట్స్ ఏంటీ సినిమాలో సందీప్ కిషన్, తమన్నా, నవదీప్ జంటగా నటించారు. ఈ చిత్రానికి కునాల్ కోహ్లీ దర్శకత్వం వహించారు. ఫనా, హమ్ తుమ్ లాంటి చిత్రాలను అందించిన ఆయన అందించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకొంటున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నది.

### పాకిస్థాన్ జెండా ఎగిరేసిన సల్మాన్ ఖాన్..

## కండల వీరుడిపై కేసు..



బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ మరోసారి వివాదంలో ఇరుక్కొన్నాడు. పలు కేసుల్లో నుంచి విముక్తుడై ఊరట పొందుతున్న సల్మాన్‌పై కేసు నమోదైంది. పాకిస్థాన్ జెండా ఎగురవేశాడనే ఆరోపణలపై ఫిర్యాదు చేయడంతో మరోసారి ఇబ్బందుల్లో పడ్డారు. వివరాల్లోకి వెళితే.. సల్మాన్ ఖాన్ నటిస్తున్న తాజా చిత్రం భారత్. ఈ చిత్ర షూటింగ్‌ను ఇండో, పాక్ బోర్డర్‌లో చేయాలనుకొన్నారు. భద్రతాపరమైన కారణాల వల్ల ఈ చిత్రం షూటింగ్‌కు అనుమతి లభించలేదు. దాంతో ఈ సినిమా షూట్‌ను పంజాబ్‌లోని ఓ గ్రామంలో షూట్ చేశారు. పంజాబ్‌లో భారీ సెట్ పంజాబ్‌లోని ఓ గ్రామంలో జరిగిన షూటింగ్ కోసం భారీ సెట్‌ను వేశారు. షూటింగ్ సజావుగా సాగడంతో ఎలాంటి ఇబ్బందులు రాలేదు. కానీ కథలో భాగంగా పాకిస్థాన్ జెండాను ఎగురవేయడంతో కష్టాలు మొదలయ్యాయి. పాక్ జెండా ఎగురవేయడంతో గ్రామస్థుల మనోభావాలు దెబ్బ తిన్నాయి. దాంతో ఆ గ్రామస్థులు సల్మాన్ ఖాన్‌పై కేసు నమోదు చేశారు. పాకిస్థాన్ జెండా ఎగురవేత పాకిస్థాన్ జెండా ఎగురవేయడంతో గ్రామస్థులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అందుకు కారణమైన సల్మాన్‌పై కేసు నమోదు చేశారు. కోపగించిన గ్రామస్థులు సెట్‌ను, సల్మాన్ ఉంటున్న హోటల్‌ను చుట్టుముట్టి నిరసన తెలిపారు. షూటింగ్‌లో భాగమైందని చెప్పినప్పటికీ స్థానికులు ఊరుకోలేదు అని మీడియా పేర్కొన్నారు. షూటింగ్ క్యాన్సిల్.. ముంబైకి గ్రామస్థుల నిరసన పెరిగిపోవడం, స్థానిక ఉద్రిక్తత నెలకొనడంతో భారత్ షూటింగ్‌ను రద్దు చేశారు. అక్కడి నుంచి సల్మాన్‌తోపాటు చిత్ర యూనిట్ ముంబైకి వెళ్లిపోయింది. అయినా స్థానికంగా ప్రజలు ఆగ్రహంతోనే ఉన్నట్టు సమాచారం.

### దేవీ శ్రీ ప్రసాద్ పెళ్లి వార్త..

## పెళ్లికూతురు ఎవరంటే..



టాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్లలో సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్ ఒకరు. పలు దఫాలు ఆయన అఫైర్లు, పెళ్లి వార్తలు మీడియాలో గుప్పుమన్నాయి. అయితే అవి ప్రేమ, పెళ్లి పీటల మీదకు రాలేకపోయాయి. కెరీర్తోనే ప్రేమలో పడిన దేవీ పెళ్లి వార్తలు మరోసారి మీడియాలో చర్చనీయాంశమయ్యాయి. త్వరలోనే పెళ్లికి సిద్ధమవుతున్నాడనే వార్తలు వైరల్‌గా మారాయి. ఇంతకీ పెళ్లి ఎవరితో? ఎప్పుడు? నిజమేనా అనే విషయాల్లోకి వెళితే.. గతంలో ప్రముఖ సినీ తారలతో దేవీ శ్రీ పెళ్లి వార్తలు వచ్చాయి. చార్మీతో పెళ్లి అంటూ మీడియా వారికి శుభలేఖలు కూడా రాశాయి. కానీ వారిద్దరి మధ్య అఫైర్ అక్కడితోనే ఆగిపోయిందని చెప్పుకొంటారు. ఆ తర్వాత కొందరి హీరోలతో అఫైర్లు అని మీడియాలో ప్రచారమైంది. పూజితతో పెళ్లి అని అలా దేవీ శ్రీ ప్రసాద్ పెళ్లి వార్తలు రెగ్యులర్ ఇంటర్వెల్స్‌లో దర్శనమిస్తుంటాయి. చాలా రోజుల తర్వాత మళ్లీ దేవీ శ్రీ ప్రసాద్ పెళ్లి వార్త విస్తృతంగా ప్రచారం అవుతున్నది. పూజిత అనే సినీ తారను దేవీ శ్రీ ప్రసాద్ పెళ్లి చేసుకోబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. అధికారికంగా ఎలాంటి ధృవీకరణ లేకపోవడం గమనార్హం. ఎవరీ పూజిత అంటే ఇక ఇంతకీ ఎవరీ పూజిత అంటే రంగస్థలంలో ఓ చిన్న పాత్రలో మెరిసింది. ప్రకాశ్ రాజ్ కూతురిగా, ఆది పినిశెట్టికి లవర్‌గా నటించింది. అయితే పూజితకు దేవీ శ్రీ ప్రసాద్ పరిచయం అక్కడే జరిగిందా? లేక కుటుంబపరంగా పెళ్లి కుదిరిందా అనే విషయం తెలియడం లేదు.

# ఘనంగా టెక్ ముగింపు వేడుకలు

- డిజిటల్ లెర్నింగ్‌పై గైడ్‌లైన్స్ రూపొందించాలంటూ వైజాగ్ డిక్లరేషన్
- ఐ-హబ్ ఏర్పాటుతో నాణ్యమైన డిజిటల్ పెడగోసిస్ ఉత్పత్తులకు ప్రముఖ కేంద్రంగా ఏపీ
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నంః విశాఖ నగరంలో గత మూడు రోజుల నుండి జరుగుచున్న టెక్ (ట్రాన్స్‌ఫార్మింగ్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ ఫర్ హ్యూమానిటీ) 2018 సదస్సు శనివారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై డిజిటల్ లెర్నింగ్‌పై గైడ్ లైన్స్ యునెస్కో ఎంజిఐఇపి రూపొందించాలంటూ వైజాగ్ డిక్లరేషన్ ప్రకటించారు. ఇందుకు అంతర్జాతీయ నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విభిన్న స్థానిక సందర్భాలకు, అభ్యాకుల అవసరాలకు అనుగుణంగా ఈ గైడ్ లైన్స్ రూపొందించేందుకు అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఇందులో భాగస్వాములను చేయాలని ఆయన కోరారు.

వైజాగ్ డిక్లరేషన్ అనంతరం విశాఖలో నిర్వహించిన టెక్ సదస్సు గురించి మంత్రి మాట్లాడుతూ 60 దేశాలకు చెందిన వెయ్యి మంది నిపుణులు ఈ టెక్ సదస్సుకు హాజరైనట్లు తెలిపారు. ఎడ్యూ టెక్ అనుసంధానంతో సమాజంలో అనూహ్యమైన మార్పు చోటు చేసుకుంటున్నాయని, డిజిటల్ లెర్నింగ్ గేమ్స్, పెడగోగీస్ విధానాలను విస్తృత స్థాయిలో అమల్లోకి తేవడం ద్వారా విద్యార్థికి మరియు అభ్యాసానికి మధ్య పటిష్టమైన బ్రిడ్జి ఏర్పడుతుందన్నారు. తద్వారా సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేసే మేధావులు మరింత మంది తయారవుతారనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. అందుకే ఎడ్యూ టెక్ అనుసంధానానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తూ ప్రతి ఏడాది టెక్ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర సాంకేతిక విద్య శాఖ కమిషనర్ జిఎస్. పండాదాస్ మాట్లాడుతూ దేశంలో విభిన్న భాషలు, ప్రాంతాలు ఉన్నాయని, ఆయా స్థానిక భాషలు, ప్రాంతాలకు అనుగుణంగా ఎడ్యూటెక్ డిజిటల్ లెర్నింగ్ గేమ్స్, పెడగోగీస్‌ను రూపొందిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన అన్నారు. యునెస్కో ఎంజిఐఇపి డైరెక్టర్ డా. అనంత దురైప్పా మాట్లాడుతూ ఈ టెక్ సదస్సు ప్రతీ ఏడాది విశాఖలో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ జి. సృజన ఈ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు

# రూ. 10 లక్షల విరాళం

- భగవంతుని కృపకు పాత్రులుకండి
- కష్టార్జితంలో కొంత సమాజసేవ చెయ్యండి
- సెల్ పాయింట్ అధినేత మోహన్ ప్రసాద్ పాండే



తిరుపతిః ప్రముఖ పుణ్య క్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టు వారు చేస్తున్న సేవలు అభినందనీయమని సెల్ పాయింట్ అధినేత మోహన్ ప్రసాద్ పాండే పేర్కొన్నారు.

తిరుమలకు వచ్చే భక్తులు ఆకలితో అలమటించకుండా ఉండేందుకు టీటీడీ బోర్డు వారు ఉచిత అన్నప్రసాద వితరణ కొరకు పెద్ద హాలును నిర్మించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే వేదోక్తిననుసరించి వెంకన్న దర్శనానికి వచ్చే భక్తులు ఎంతోకొంత ధనాన్ని అక్కడ సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా సెల్ పాయింట్ అధినేత మోహన్ ప్రసాద్ పాండే, సేల్స్ మేనేజర్ వెంకటేశ్వరరావులు తమ వంతు సహాయంగా రూ. 0 లక్షలను అన్న ప్రసాద వితరణకు చెక్కు రూపంలో తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి దయవలననే మేమింతటివారం కాగలిగామని మోహన్ ప్రసాద్ పాండే పేర్కొన్నారు. అందరూ తాము సంపాదించిన దానిలో భాగంగా కొంత మొత్తాన్ని తిరుపతిలో దైవ సేవ నిమిత్తము వినియోగించాలని వారు కోరారు. భగవంతుని కృప వలన దేశ ప్రజలందరూ సుఖశాంతులతో కలిసిమెలసి ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు.

# 70 మంది గీతం ఎంబిఎ విద్యార్థులకు ఉద్యోగాలు



సాగర్‌నగర్ : ఇంజనీరింగ్ లోనే కాక ఎంబిఎ వంటి మేనేజ్‌మెంట్ కోర్సులలోను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రాంగణ నియామకాలలో సత్తా చాటుతున్నారు.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో శనివారం జరిగిన వివిధ కంపెనీల ప్రాంగణ నియామకాలలో మొత్తం 70 మంది ఎంబిఎ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించారని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తెలిపారు. వాల్‌మార్ట్ వంటి బహుళజాతి సంస్థతో పాటు బంధన్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్, ఐసిఐసిఐ,ఎయిర్‌టెల్, నెస్లే, ఇన్‌వెస్కో, ముత్తూట్ ఫైనాన్స్, నౌకరీడాట్‌కామ్ వంటి సంస్థలు ఈ ప్రాంగణ నియామకాలను చేపట్టాయని తెలిపారు.

గీతం ఎంబిఎ హ్యుమన్ రీసోర్సు మేనేజ్‌మెంట్ విద్యార్థిని తేజస్వికి వాల్‌మార్ట్ సంస్థ రూ.9 లక్షల రూపాయల వార్షిక వేతనాన్ని ఆఫర్ చేసిందని ప్రిన్సిపాల్ తెలిపారు. రానున్న నెల రోజులలో మరికొన్ని సంస్థలు సహితం ప్రాంగణ నియామకాలకు తేదీలను ఖరారు చేశాయని తెలిపారు.గత ఏడాది అర్హులైన ఎంబిఎ విద్యార్థులలో నూరుశాతం మందికి ప్రాంగణ నియామకాలలో ఉద్యోగాలు లభించాయని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది ప్రముఖ కంపెనీలలో ఎంపికకు విద్యార్థులు సిద్దమవుతున్నారని పేర్కొన్నారు.

కాగా ప్రాంగణ నిమామకాలలో ఎంపికైన విద్యార్థులను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం డైరెక్టర్ కె.వి.ఉమాదేవి అభినందించారు.

అన్యాయాన్ని ప్రశ్నించినందుకే

# చంపాలని చూశారు

- కుట్రలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- అగ్రిగోల్డ్ ఆస్తులు కొట్టేయడానికి ప్రయత్నం
- రాజధాని నిర్మాణంలో గ్రాఫిక్ చూపిస్తున్నాడు
- మళ్లీ జిమ్మిక్కులు మొదలు పెట్టాడు
- చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్



విజయనగరం: కోడికత్తి ఘటనపై వైఎస్ జగన్ తొలిసారి స్పందించారు. జిల్లాలోని పార్వతీపురంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన సీఎం చంద్రబాబుపై ఫైర్ అయ్యారు. అన్యాయమైన పాలనను ప్రశ్నించినందుకు తనను మట్టుబెట్టేందుకు ప్రయత్నించారని జగన్ ఆరోపించారు. హత్యాయత్నం జరిగిన గంటలోనే మీడియా ముందుకు వస్తారని ఆయన ఎద్దేవా చేశారు. హత్యాయత్నం చేసింది తన అభిమానంటూ తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెరుగైన పాలన కోరుకునే అభిమాని తనపై ఎందుకు హత్యాయత్నం చేస్తాడని జగన్ ప్రశ్నించారు. తెలిసీ తెలీకుండా అభాండాలు వేయకూడదని అన్నారు. కుట్రలను తప్పుదోవ పట్టించేందుకే చంద్రబాబు వెకిలి నవ్వులు నవ్వుతున్నారని జగన్ విమర్శించారు. సీబీఐ విచారణ జరిగితే నేరుగా జైలుకి వెళ్తారని చంద్రబాబు వణికిపోతున్నారని జగన్ వ్యాఖ్యానించారు.

**చంద్రబాబు గ్రాఫిక్స్ చూపిస్తున్నాడు.. శాశ్వత నిర్మాణాలు లేవు**

అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా రాజధానిలో ఒక్క శాశ్వత కట్టడం కూడా కట్టలేదని విమర్శించారు. 2014 ఎన్నికలకు ముందు ఇదే నేను కట్టబోయే రాజధాని అంటూ చంద్రబాబు గ్రాఫిక్స్ చూపించాడు. నాలుగున్నరేళ్ల పాలన పూర్తయినా ఒక్క శాశ్వత నిర్మాణం కూడా జరగలేదు అని వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు.

**అగ్రిగోల్డ్ ఆస్తులు కొట్టేయాలని చూస్తున్నారు**

అగ్రిగోల్డ్ బాధితులు ఇక్కడ ఎక్కువ. అగ్రిగోల్డ్ ఆస్తులను అన్నింటినీ చంద్రబాబు, లోకేష్, బినామిలు కాజేస్తున్నారు. అగ్రిగోల్డ్ ఆస్తుల విలువను పథకం ప్రకారం తగ్గిస్తున్నారని విమర్శించారు.

# నామినేషన్ వేసిన సుహాసిని



హైదరాబాద్ : కూకట్‌పల్లి తెదేపా అభ్యర్థిగా నందమూరి సుహాసిని నామినేషన్ వేశారు. బాలకృష్ణ, పెద్దిరెడ్డి, భవ్య ఆనంద్‌ప్రసాద్ తదితరులతో కలిసి ఆమె మూసాపేటలోని కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయానికి చేరుకు న్నారు. అనంతరం నామినేషన్ పత్రాలను సమర్పించారు. అంతకుముందు సుహాసిని మహాప్రస్థానంలోని తండ్రి హరికృష్ణ సమాధి వద్ద నివాళు లర్పించారు. నామినేషన్ పత్రాలను సమాధి వద్ద ఉంచి సంతకాలు చేశారు. అంతకు ముందు కుటుంబ సభ్యులతో కలిసి ఎన్టీఆర్ ఘాట్ వద్ద సుహాసిని నివాళు లు అర్పించారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750



మాధవధారః గ్రేటర్ విశాఖ 39వ వార్డు వైయస్సార్ సీపీ నాయకుడు, విశాఖ గ్యాస్ ఏజెన్సీ అధినేత బాగది విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. సంఘ సేవకుడు, వైయస్సార్ సీపీ ఎస్. కోట నియోజకవర్గ మాజీ సమన్వయ కర్త బోకం శ్రీనివాస్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయించిన కేక్‌ను విజయ్ కుమార్ కట్ చేసి తన పుట్టిన రోజు వేడుకలు ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందజేసి చిన్నారులతో తన ఆనందాన్ని పంచుకున్నారు.











VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com